నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం అక్టోబర్ 24, 2024

రక్తదాన శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-వరంగల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరం గల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఏ హాలులో ఎంజీఎం రక్తనిధి సహ కారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధి యువకులతోపాటు పోలీస్ అధికారులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికె ట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, ఇన్‌స్పెక్టర్లు తుమ్మ గోపి, సుకూర్, వెంకటరత్నంతో పాటు ఎంజీఎం రక్తనిధి, ఇన్‌చార్జి మేరీ, తదితరులు పాల్గొన్నారు.

అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

భువన్ అప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో బుధవారం డిప్యూటీ కమిషనర్‌లతో భువన్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షించి తగు సూచనలు చేశారు. భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదు తీరును ఆన్లైన్ ద్వారా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆర్ఐ ప్రతిరోజు 150 దరఖాస్తులు భువన్‌ఆప్ ద్వారా నమోదు చేసేలా చూడాలని, ప్రస్తుతం సుమారు 40వేల దరఖాస్తుల నమోదు లక్ష్యంగా ఉన్నాయని చెప్పారు. నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టీపీఎస్‌లు, వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ వీసీ యాదగిరిరావుకు అభినందనలు



నవతెలంగాణ-పర్వతగిరి(వర్ధన్నపేట)

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామం తిమ్మాపూర్ వాస్తవ్యులు తోపుచర్ల యాదగిరిరావు నియామకమైన విషయం విధితమే. గురువారం అతని క్లాస్మేట్స్, బంధుమిత్రులు పలువురు అభినందించారు. కాగా యాదగిరిరావు నల్లబెల్లి గ్రామంలో, జనగామలో జూనియర్, డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్య అభ్యసించి కాకతీయ యూనివర్సిటీలో పీజీతోపాటు పీహెచ్‌డీ పూర్తి చేశారు. అదే యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ ఎంఫిల్ పీహెచ్‌డీ విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరిస్తున్నారు. 2021లో స్టేట్ బెస్ట్ అధ్యాపకుడిగా అవార్డు కూడా అందుకున్నారు. చిన్నప్పటి నుంచి కష్టపడే మనస్తత్వం కలిగి ఉండి అంచలంచలుగా ఎదిగి ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఇటీవల 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించగా తెలంగాణ యూనివర్సిటీ(నిజామాబాద్) వైస్ చాన్సలర్‌గా యాదగిరిరావు నియామకమై బాధ్యతలు స్వీకరించారు.

కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. డీసీసీబీ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ల ఇన్‌చార్జీలకు 2024-25లో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, సివిల్ సప్లై అధికారిని సంధ్యారాణితో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రైతు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలులో గతంలో కంటే ఈసారి ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ గా 500 చెల్లించే క్రమంలో రైతులు మధ్య దళారులకు అమ్ముకోకుండా ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. ఇందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల సిబ్బందిని పెంచుకొని వేరువేరుగా సన్న రకం, దొడ్డు రకం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తేమ 17శాతం లోపు ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 రకాల సన్న రకాల వరి ధాన్యాలకు గానూ జిల్లాలో 10 నుండి 12 రకాల వరి ధాన్యాన్ని మాత్రమే పండించారని, ధాన్యాన్ని గుర్తించుటలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సెంటర్ ఇన్‌చార్జిలను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నిబంధనలు రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలు నిత్యం నిర్వహించాలి

అటవీ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ



పార్టీ శ్రేణులు, కొండ అభిమానులు రక్తదాన శిబిరాలను అనునిత్యం నిర్వహించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మొహమ్మద్ ఆయుబ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ శాంతి పావురాలు ఎగరవేసి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. కొండా దంపతులు అంటేనే పేద ప్రజలకు అండగా ఉంటారని, వారికి ఏకష్టం వచ్చినా ఆదుకోవడంలో ముందుంటామన్నారు. కార్యక్రమ నిర్వాహకులు నవీన్ రాజ్, ఆయుబ్, వారి మిత్ర బృందాన్ని అభినందించారు.అలాగే యూత్ కాంగ్రెస్ వరంగల్ తూర్పు నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని సీకేఎం కళాశాల వద్ద కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఖిలా వరంగల్ తూర్పుకోట చమన్ వద్ద కేక్ కట్ చేసి, పండ్లు, రగ్గులు (బ్లాంకెట్స్) పంపిణీ చేశారు. 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షుడు దూడయ్య మాట్లాడారు. బీసీ సామాజిక వర్గం నుండి రాజకీయాలలో అంచలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగిన కొండా మురళి జీవితం బీసీలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బేడిద వీరన్న, చందర్, కేశవులు, శ్రీనివాస్, కరుణాకర్, రాంబాబు, ప్రవీణ్, గిరి శ్రీనివాస్, రాజమల్లు, రాజేష్, రాజు, షబ్బీర్, రాణి, విష్ణులత, అరుణ్, దేవేందర్, సారంగపాణి, ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్గొండ రమేష్, నాయకులు బాబు, మధు, మురళి, వేణు, ప్రదీప్, అరుణ్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా జన్మదిన వేడుకలు



గీసుగొండ : గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో రడం భరత్ కుమార్ ఆధ్వర్యంలో కొండా మురళి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. కొండాకు అండగా ఎప్పుడూ గీసుగొండ ప్రజలు అండగా ఉంటారని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎంపీటీసీలు వీరరావు, కాయిత బిక్షపతి, మాజీ సర్పంచ్ బో నాల అశోక్, రౌతు యుగంధర్, కొత్తగట్టు రాజేందర్, పేర్ల శ్రావణ్, బాలరాజు, రంజిత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రూ.16 స్వాహా...నిజమే : పోస్టల్ అధికారులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



పెన్షన్‌దారుల నుంచి రూ.16 స్వాహా చేసినట్టు పోస్టల్ అధికారులు పోలీసుల ముందే అంగీకరించారు. బుధవారం మండలంలోని పస్రా పోస్టాఫీస్ కార్యాలయంలో పెన్షన్ దారులు తమకు పెన్షన్‌లోని చిల్లర రూ.16 సంవత్సర కాలంగా ఇవ్వడం లేదని పెన్షన్ దారులు వివరించారు. ఒక దశలో 163 వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని పేర్కొనడంతో స్థానిక పోలీసులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ దశలో పోలీసులు అటు అధికారులను ఇటు పెన్షన్‌దారులను పూర్తిస్థాయిలో విచారించి అడిగి వివరాలను రాబట్టారు. గత సంవత్సర కాలంగా రూ.16 ఇవ్వడం లేదని పోస్టల్ అధికారులు పోలీసులకు వివరించారు. పోలీసులు ప్రశ్నించడంతో ఒక్కొక్కరికి రూ.100 చొప్పున చెల్లిస్తామని పోస్ట్‌మాస్టర్ శ్రీనివాస్ ముందు గతంలో పెన్షన్లు పంపిణీ చేసిన అధికారులు అంగీకరించారు. ఈ విషయంతో తనకు సంబంధం లేదని పోస్ట్‌మాస్టర్ శ్రీనివాసు తెలపడంతో పెన్షన్‌దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ పైసలిస్తుంటే ప్రశ్నించకపోవడం ఏంటని వారు అన్నారు. ప్రధాన పోస్టుమాస్టర్ తోపాటు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ప్రతినెల రూ.16 వసూలు చేసి వాటాలుగా పంచుకుంటున్నారని అన్నారు. ప్రశ్నించిన పెన్షన్ దారులను వేలిముద్రలు పడటం లేదంటూ సిగ్నల్ లేదంటూ రోజుల తరబడి తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురిచేయడం వల్ల సర్దుకుపోయామని అన్నారు. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రంలోని పోస్టల్ కార్యాలయం అధికారులు పెన్షన్‌ను సక్రమంగా పంపిణీ చేస్తుంటే పస్రా అధికారులు మాత్రం కక్కుర్తి పడి పై చిల్లర రూ.16 నొక్కేస్తున్నారని పెన్షన్ లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చిల్లర తెచ్చుకుంటామన్నా కూడా అధికారులు అంగీకరించకుండా ఇబ్బందుల పాలు చేశారని వాపోయారు. సదరు అధికారులను విచారించిన పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాంటి సంఘటనలు తలెత్తవని, పోస్ట్ ఆఫీస్ గోడపై పోలీస్ కార్యాలయం నెంబర్లు వేయిస్తామని, సమస్య చెబితే పరిష్కరిస్తామని పోలీసులు సూచించారు. పెన్షన్ సొమ్ము పూర్తిగా చెల్లించాలని లబ్ధిదారులు కోరారు. కాగా లింగాల బంధాల, వడ్డిగూడెం, బుల్లెపల్లి, అల్లిగూడెం గ్రామాల నుండి పెన్షన్ కోసం వస్తూ ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. తమ గ్రామాలకు సిగ్నల్ సరిగా లేకపోవడంతో ఇక్కడికొచ్చి తీసుకుంటున్నామని, పింఛను మొత్తం అందించేలా చూడాలని కోరారు.

ప్రైవేటు పాఠశాలలు నియమాలు పాటించాలి

నవతెలంగాణ - పర్వతగిరి



ప్రైవేటు పాఠశాలలు పరీక్షల నియమాలను పాటించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సూచించారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధి ప్రైవేట్ పాఠశాలలు, కల్లెడ, లయోలా హైస్కూల్‌ను బుధవారం సందర్శించి ప్రథమ- సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలు సమయపాలన, పరీక్షల నియ మాలను పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

బల్దియా అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్




డి స్లడ్జింగ్ ఆపరేటరు, సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు నేషనల్ అక్షన్ ఫర్ మెక నైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్ కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్‌లు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బుధవారం న మస్తే కార్యక్రమంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాలొటని అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి ఈకార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. నమస్తే పోర్టల్‌లో వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం, ఆయుష్మాన్ కార్డులను పొందడానికి అర్హుల వుతారని అన్నారు. సిబ్బంది స్వీయ రక్షణకు పిపిఈ కిట్లు అందజేస్తారని చెప్పారు. కార్పొరేషన్ నుండి ఇప్పటికే పలు సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు మల వ్యర్థాల సేకరణ కు అనుమతించామని, టోల్ ఫ్రీ నంబర్ 11420 అందు బాటు లోకి తెచ్చామని అన్నారు. సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు ఈ నంబర్ పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. పోర్టల్ లో నమోదైన సిబ్బందికి సెప్టిక్ ట్యాంక్ కొనుగోలు చేసే క్రమంలో రూ.5లక్షల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ ఆస్కీ ప్రతినిధి డాక్టర్ రాజ్‌మోహన్, శానిటరీ సూపర్వైజర్లు నరేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్ లైన్ లీకేజీలు ఉండొద్దు

మిషన్ భగీరథ వరంగల్ సర్కిల్ ఇన్‌చార్జి ఎస్ఈ సురేందర్

నవతెలంగాణ - చెన్నారావుపేట



గ్రామాల్లో మంచి నీటి మిషన్ భగీరథ పైప్‌లైన్, నల్లాల లీకేజీలు లేకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ వరంగల్ సర్కిల్ ఇన్‌చార్జి ఎస్ఈ సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య సమావేశ మందిరంలో గ్రామాలలోని మిషన్ భగీరథ మంచినీటి సహా యకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. మొదటిరోజు గ్రామాలలోని నల్లాలు, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతిరోజు గ్రామాలలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేవిధంగా చూసుకోవాలన్నారు. అనంతరం మంచినీటి సహాయకులకు శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట డిఈ దేవేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఇంట్రా చెన్నారావుపేట ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఆయేషా పర్వీన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే డెంగ్యూ నివారణ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ

నవతెలంగాణ - చెన్నారావుపేట

సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు నివారించాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మగ్దుంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సరోజ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఇంటి చుట్టూ ఉన్న వాడుకలో లేని వస్తువులను నిర్వీర్యం చేయాలని సూచించారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరపీడితుల నుండి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేద్దాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



మండలవ్యాప్తంగా నెలకొన్న గిరిజనులు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేయడానికి నాయకులు ముందుకు సాగాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండలశాఖ 6వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. మండలంలో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని గతంలో అందరికీ హక్కుపత్రాలు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన అందరికీ గిరిజనేతర్లు కు కూడా హక్కు పత్రాలు ఇస్తామని ప్రస్తుత మంత్రులు వాగ్దానం చేశారన్నారు. ఇప్పటివరకు పాలక వర్గంలో హామీపై ఊసే లేదన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలో ఇప్పటికీ కొనసాగుతున్న భూ వివాదాన్ని జాయింట్ సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఐటీడీఏలో నిర్వహించాల్సిన గవర్నింగ్ బాడీ సమావేశాలు సంవత్సరాలు గడుస్తున్న నిర్వహించట్లేదని ఆరోపించారు. ఐటీడీఏ పీఓ, కలెక్టర్ల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అన్నారు. ఐటీడీఏ ద్వారా ఖాళీగా ఉన్న బ్లాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం ముందుగా చెప్పిన విధంగా 36 రకాల సన్నధాన్యానికి కాకుండా అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని కోరారు. ఆయా మండలాల్లో ఇళ్లస్థలాల సమస్య తీవ్రంగా ఉందని, అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర వరదలతో కొండాయిలో ఏడుగురు చనిపోయారని, కొండాయి బ్రిడ్జి నామరూపాలు లేకుండా కొట్టుకుపోయిందని చెప్పారు. ఇప్పటివరకు కొండాయి బ్రిడ్జి నిర్మాణం కాలేదన్నారు. మంత్రులు ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. మండల వ్యాప్తంగా వరి సాగు రైతులు సాగునీటి సౌకర్యం లేక బోరుబావుల మీద ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. గోదావరి నుండి లిఫ్టు ద్వారా కుంటలకు నీరందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కోయగూడెం ఎల్లాపురం శివారు సర్వే నెంబర్ 105లో రామన్నగూడెంకు చెందిన 20 మంది పేదరైతులు 30 సంవత్సరాలుగా సాగులో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) నూతన మండల కార్యదర్శిగా చిటమట రమేష్‌తో పాటు 11మందిని మండల కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమస్యల పరిష్కారానికి మండల కమిటీ కృషి చేయాలని, పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వసంత, నాగయ్య, ఎండీ యాకూబ్, బాలోజు రమేష్, భైరబోయిన విష్ణు, బండారి నరసింహులు, తోలెం కిష్టయ్య, బోట కృష్ణ, వీరబాబు, ఎండీ అంకుషావలి, బట్ట స్వామి, జాగటి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

క్రెచ్ సెంటర్ల ప్రారంభం తక్షణమే ఆపాలి



డీడబ్ల్యూఓ కార్యాలయంను అంగన్‌వాడీల ముట్టడి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అంగన్వాడి సెంటర్లలో కొత్తగా క్రెచ్ సెంటర్లు ప్రారంభం ఆపాలని, క్రెచ్ సెంటర్లపై విధివిధానాలను ప్రకటించి జీఓ విడుదల చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా 4వ రోజు బుధవారం డీడబ్ల్యూఓ కార్యాలయంను ముట్టడించారు. ఉద్యోగులు లోనికి వెళ్లకుండా అధికారులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న డీడబ్ల్యూ వెంటనే ఆందోళనకారుల వద్దకు వచ్చి మాట్లాడి బుజ్జగించే ప్రయత్నం చేశారు. క్రెచ్ సెంటర్ల విధివిధానాలు రానప్పుడు ప్రారంభం వెంటనే ఆపాలని అంగన్‌వాడీలు పట్టుబట్టారు. ఆతర్వాత సిఐ, ఎస్ఐ వచ్చి హైదరాబాదులో జెడీతో మాట్లాడేలా చర్యలు తీసుకున్నామని, రేపు హైదరాబాద్ వెళ్లి చర్చలు జరపాలని చెప్పడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే సరోజన, కే సమ్మక్క మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లలో క్రెచ్ సెంటర్ల ప్రారంభం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నదని అన్నారు.

విధివిధానాలు ప్రకటించకుండా అంగన్వాడి టీచర్ ఆయా విధులు క్రెష్ వర్కర్ విధులు ఏంటో స్పష్టంగా తెలియకుండా కొత్త సెంటర్లను ప్రారంభించడం మోసపూరిత విధానం అన్నారు. ఈ సెంటర్లలో ఎన్జీవోల జోక్యం ఉంటుందని, ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానికి సంబంధించిన జీవో ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అవేమి పట్టించుకోకుండా అంగన్‌వాడీ సెంటర్ల లో పనులు చేయడం సబబు కాదన్నారు. ఇప్పటికే అంగ న్‌వాడీ సెంటర్ల ద్వారా మూడు సంవత్సరాల లోపు పిల్లలకు టిహెచ్ఆర్ ఇస్తున్నారని, కొత్తగా క్రెచ్ ద్వారా బాలల సం రక్షణ పేరుతో కొత్త సెంటర్లను ప్రారంభించడంలో అంత ర్యం ఏమిటని ప్రశ్నించారు. క్రెచ్ సెంటర్ల ఏర్పాటుపై ప్రభు త్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జమునారాణి, పద్మారాణి, రమాదేవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సూరమ్మ, ప్రేమకుమారి, వెంకటరమణ,సరిత ,నర్సమ్మ, పార్వతి, రేణుక, విజయ, పుష్ప, ఇందిరా, రాంబాయి, దీప, లక్ష్మీకాంత, రుక్మిణి, వెంకటేశ్వరి, దేవి, రజిత, పార్వతి, నర్సమ్మ, రమ, తదితరులు 350మంది పాల్గొన్నారు.



అక్రమంగా గుడుంబా రవాణా.. ఇద్దరిపై కేసు

నవతెలంగాణ- నెక్కొండ

అక్రమంగా గుడుంబాను రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకుని కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాలను, నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. నెక్కొండ మండలం పెద్ద కోర్పోలు గేటు సమీపంలో పక్క సమాచారం మేరకు బుధవారం తనిఖీలు చేపట్టారు. చెరువు ముందరి తండాకు చెందిన జరుపుల మోతిరం నాటుసారా రవాణా చేస్తూ అధికారులను గమనించి ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయాడు. వాహనంతోపాటు 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అలాగే సూరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలను నిర్వహించగా కున్సోత్ తండాకు చెందిన కున్సోత్ తిరుమల్ నాటుసారాతో పట్టుబడగా, 10 లీటర్ల నాటు సారాను, బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, కానిస్టేబుల్లు రామ్మూర్తి, స్వర్ణలత, శివరాజ్, నాగరాజు, దిలీప్, హైమద్, రంజిత్ పాల్గొన్నారు.



విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలి : డీఈ టి ఆనందం

నవతెలంగాణ - పర్వతగిరి

విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ వరంగల్ జిల్లా డీఈ టీ ఆనందం తెలిపారు. వర్ధన్నపేట మండలం లోని క్రటియాలలో బుధవారం పొలం బాట కార్యక్రమం లో భాగంగా ఆయన పాల్గొని క్రటియాల, కడారి గూడెం రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ బావుల వద్ద రైతులకు ఏవైనా సమస్యలు ఏర్పడితే విద్యుత్ సిబ్బందికి తెలిపి పరిష్కరించుకోవాలని చెప్పారు. అలాగే కరెంటు మోటార్‌కు తప్పకుండా కెపాసిటర్ బిగించుకోవాలని, దీంతో ఓల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నటరాజ్, ఏఈ తరుణ్, సిబ్బంది రమణారెడ్డి, లక్ష్మణ్, సుమన్, విజయ్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఇటీవల నూతనంగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రొఫెసర్ కే.ప్రతాప్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను బుధవారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో శాలువా బొకేతో మర్యాద పూర్వకంగా కలిశారు.

నూతన వీసీకి సన్మానం

యూనివర్సిటీకి నూతనంగా నియామకమైన వీసీ ప్రతాప్‌రెడ్డిని అంతర్జాతీయ క్రీడాకారుడు కాకతీయ యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షుల ఇస్లావత్ ఆలోజీనాయక్, నాగరాజుగౌడ్, నగేష్, చరణ్, సందీప్, వేణుగోపాల్ లు కేయూ పరిపాలనభవనం వీసీఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఛలో సీడీఎంఏను జయప్రదం చేయండి

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ సిడిఎంఏ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి టీ.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కాజీపేట మండలంలోని దర్గా కాజీపేట్ కడిపికొండ భట్టుపల్లి మున్సిపాలిటీ డివిజన్లో మున్సిపల్ కార్మికులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఈనెల 25న హైదరాబాద్ సీడీఎంఏ ఆఫీసు వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి వరంగల్, హనుమకొండ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో సుధాకర్‌రెడ్డి, కరుణ, ఎండి.అఫ్జల్, శ్రీను, మౌనిక ,సతీష్, రేణుక పాల్గొన్నారు.

మతం పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం

- ఈవీఎంలు వద్దు బ్యాలెట్‌తోని ఎన్నికల నిర్వహించాలి
- సీపీఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఇండియా కూటమిలోని పార్టీలు పూర్తిస్థాయిలో పనిచేయక పోవడం వల్లనే హర్యానాలో బీజేపీ గెలిచిందని సీపీఐ శాసనసభపక్ష నేత కూనంనేని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. భీమదేవరపల్లి మండల కేంద్రం హైవేరోడ్డులో జరుగుతున్న ప్రమాదాల వివరాలను బుధవారం స్థానిక నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతం పేరుతో ఓట్లు దండుకోవడమే తప్ప జనంపై ప్రేమ లేదన్నారు. జమిలీ ఎన్నికలంటూ ప్రచారం చేస్తున్న కేంద్ర విధానాలు సరికాదన్నారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ ఫెడరల్ విధానానికి విఘాతమన్నారు. ఎన్నికల్లో ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ పేపర్‌తోనే ఎన్నికల నిర్వహించాలనేది సీపీఐ పార్టీ ఉద్దేశమన్నారు. కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేసి అన్యాయం చేసిందన్నారు. రైతుల మద్దతు ధరలు నిర్ణయించడంలో విఫలమైందన్నారు . చంద్రబాబు, నితీష్‌కుమార్ ల మద్దతు పైననే నరేంద్ర మోడీ ప్రధాని పదవి ఆధారపడి ఉన్నదన్నారు ప్రొఫెసర్ సాయిబాబా మరణం కేంద్ర హత్యగా భావించాలన్నారు వరవరరావు కూడా అదే విధంగా ఇబ్బందులకు పెడుతున్నదన్నారు. ఎల్కతుర్తి నుండి రామాయంపేట రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. చాలా ఏళ్లుగా పనులు నిర్వహించడం హై స్పీడ్ ఓవర్ లోడ్ తో టిప్పర్ల ప్రయాణం ప్రమాదాలకు నిలయంగా మారాయన్నారు. ఆయనతోపాటు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ నాయకులు మంచాల రమ తిరుపతి కొంగల రామచంద్రారెడ్డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు

గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థం పదో తరగతి చదువుతున్న మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ విద్యార్థులకు 20మంది, అలాగే కేజీబీవీ పాఠశాలలో 38 మం ది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నిర్మల కుమారి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వాసవి, తాళ్ల రవి, సముద్రాల సురేష్, ఉపాధ్యాయులు సిహెచ్.సమత, ఏ.శ్రీదేవి, కే.రజిత, కే.సుజాత, డి.రవి, ఏ.రాజు, సోమయ్య రమేష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా అందించాలని వినతిపత్రం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతుభరోసా అందించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ జగదీసింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంత రం భా స్కర్ మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతోపాటు, ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు ఆయన వెంట మండల అధ్యక్షులు కొక్కు తిరుపతి, మాధవ రావు, అశోక్ తదితరులు ఉన్నారు.

నూతన చట్టంలో అసైన్డ్ రైతులకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నూతనంగా తీసుకువస్తున్న ఆర్ఓఆర్-2024 చట్టంలో రాష్ట్ర వ్యాప్తంగా సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసి, మొఖాపై ఉండి భూమిని సాగుచేసుకుంటున్న నిరుపేద అసైన్డ్ రైతులకు అవకాశం కల్పించి పట్టదార్ పాసుపుస్తకాలు ఇవ్వాలని అసైన్డ్ భూమి సమితి (ఏబీస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ న్యాయవాది డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షలకు పైచిలుకు ఉన్నటువంటి అసైన్డ్ భూములలో సుమారు 90వేల ఎకరాలభూములను పేదలు సాదాబైనామాల ద్వారా కొనుగోలు చేసుకున్నారని వీరికి పట్టాదార్ పాసుపుస్తకాలు లేకపోవడం వల్ల రైతు బీమా, రైతుబంధు లాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. నూతన చట్టంలోనైనా అసైన్డ్ రైతులకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) అధ్యక్షుడు మాదాసి సురేష్, ఏబీస్ నాయకులు మోరే ఐలయ్య, మాట్ల మురళి, గొడిశాల హరినాథ్, రాగల్ల వెంకటేష్ బిజెపి జిల్లా నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు



ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల పిల్లలకు ట్రాక్‌షూస్, టీషర్ట్ బహుకరణ చేశారు. ఆనాటి పూర్వ విద్యార్థులు నేడు ఉద్యోగ రంగంలో స్థిరపడ్డారు. గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరఫున మార్నేని ఉదయభానురావు స్పోర్ట్స్‌కు సంబంధించి సముద్రాల సమ్మయ్యఅందజేశారు. వారికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు దుస్తులు ధరించి ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో జెడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-ధర్మసాగర్



జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి విద్యాలత మండలంలోని ముప్పారం, నారాయణగిరి గ్రామాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇట్టి సందర్శనలో భాగంగా జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల, నారాయణగిరి సందర్శించి తగు సూచనలు సలహాలు ఇవ్వడము జరిగినది, పాఠశాలలో జరుగుతున్నా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. కస్తూర్బా బాలికల పాఠశాల ముప్పరమును సందర్శించి అమ్మఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి తగు సూచనలు జారీ చేయడం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతులను పరిశీలించి విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనము చేశారు. ఈ సందర్శనలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి రాంధాన్, ఎంపిడిఓ కె.అనిల్ కుమార్, పంచాయతి కార్యదర్శుల ఆకారపు సురేష్, రాము, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధనకు కృషి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- కాజీపేట రైల్వే వ్యాగన్ మ్యానిఫాక్చర్ యూనిట్, రైల్వే జంక్షన్, రైల్వే హాస్పిటల్ అభివృద్ధి పనులు పరిశీలన



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేటలో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ సాధించుకునేందుకు తనవంతు కృషిచేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. కాజీపేట అయోధ్య పురంలో 160 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్న రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులను ఎంపీ కావ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధితశాఖ అధికారులతో కలిసి వ్యాగన్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ సాధించుకునేందుకు తనవంతు కృషిచేస్తానని కోచ్ ఫ్యాక్టరీ సాధించుకుంటే కాజీపేట జంక్షన్‌ను సికింద్రాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. అలాగే స్థానికంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కాజీపేట రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీఇచ్చారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ జంక్షన్‌ను ఎంపీ సందర్శించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే కాజీపేట రైల్వే జంక్షన్ పై రైళ్ల రద్దీ పెరుగుతోందని, రైళ్లహోల్డింగ్, క్రాసింగ్‌తో రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రయాణీకులు అవస్థలు పడాల్సివస్తోందని, ఈ సమస్యకు చెక్‌పెట్టేందుకు మరికొన్ని ప్లాట్ ఫామ్‌లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబితో పాటు వెయిటింగ్ హాల్ పనులను పరిశీలించిన ఎంపీ మహిళలకు, దివ్యాంగులకు సైతం ప్రత్యేకంగా, వెయిటింగ్‌హాల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న ప్రయాణికులతో మాట్లాడిన ఎంపీ సౌకర్యాలపై ఆరాతీశారు. 30ఏళ్లుగా రైల్వే స్టేషన్ సమీపంలో బస్టాండు లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా డీజిల్‌కాలనీలో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని త్వరలో దక్షిణమధ్య రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టంచేశారు.

అనంతరం రైల్వే ఆసుపత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రిలోని పలు సమస్యలను తెలుసుకున్న ఎంపీ త్వరలోనే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంప్లానింగ్ హెడ్ క్వాటర్ సికింద్రాబాద్ లక్ష్మీనారాయణ, సీనియర్ డిఎన్ఏ డీజిల్ కాలనీ వెంకట్, సిడిఎంఈ డీజిల్ అనికేత్, ఏడియన్ నార్త్ రామరాజు, ఎస్ ఎస్ సి వర్క్స్ సత్య రావు,ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెండింగ్ డిఏలు, బిల్లులు వెంటనే చెల్లించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి
- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 5 విడతల కరువుభత్యం, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ జులైవాడ ఉన్నతపాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినవిధంగా వెంటనే పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, గు రుకులాల ఉపాధ్యాయులకుహెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేర్‌టేకర్లను నియమించాలని, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఐదున్నరేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి అనేక ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారానికి కృషిచేశారని ,దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బదిలీలు, పదోన్నతులు, ఉపాధ్యాయులకు 30 శాతం ఫిట్ మెంట్, మోడల్‌స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు మోడల్ బదిలీలు మొదలైన అనేక సమస్యల పరిష్కారానికి నర్సిరెడ్డి కృషి చేశారని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్.రవీందర్ రాజు, ఉపాధ్యక్షులు జ్యోతి , పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

అతివేగంతో టిప్పర్ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం భీమదేవరపల్లి బస్‌స్టేజి వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి వద్ద రోడ్డు పనులో భాగంగా హుస్నాబాద్ నుండి ఎల్కతుర్తి వైపు అతివేగంగా వెళుతున్న టిప్పర్ అదేరోడ్డుపై అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన మేకల జయ, కొమురయ్యలు బైక్‌పై ముల్కనూరు వైపు వెళుతుండగా ఢీ కొట్టడంతో భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో చికిత్స నిమిత్తం హుస్నాబాద్ కు తరలించారు. టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి : కలెక్టర్





నవతెలంగాణ-కమలాపూర్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంజేపీ బాలికల పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్-17 బాలికల క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని ప్రతీఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడకు చెందిన అమ్మాయి అంతర్జాతీయ స్థాయి పారాఒలింపిక్స్‌లో పతకం సాధించిందని గుర్తు చేశారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదైనాసాధించవచ్చు అని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలతోపాటు చదువుపై కూడా శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆటలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంజేపీ డీసీఓలు వెంకటేశ్వర్లు, సరిత, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్‌రెడ్డి, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో గుండె బాబు, ఎంజెపి ప్రిన్సిపాల్ రవీందర్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య కోరారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సెంటర్లో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన వరి ధాన్యంను పరిశీలించారు.పలు వివరాలను మార్కెట్ యార్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు.వడ్లను మ్యాచ్ వచ్చే వరకు ఆరబోయాలని అన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్య లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిట్స్‌లో వాల్‌ఆర్ట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ కిట్స్ కళాశాలలో ఫోటోగ్రఫీ, మీడియా క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీసెంటర్ (సాక్), వరంగల్ కిట్స్ టెక్నికల్ ఫెస్ట్ సంయుక్తంగా సమ్ శోధిని-24 సందర్భంగా వాల్ ఆర్ట్‌ను డిజైన్ చేసి పెయింట్ చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని విద్యార్థి ప్రతినిధులు, ప్రిన్సిపాల్‌తో కలిసి డీన్ విద్యార్థి వ్యవహారాల ప్రొఫెసర్ ఎం.శ్రీలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ ప్రొఫెసర్.ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. నరసింహారావు, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ డాక్టర్ డి. ప్రభాకరా చారి, ఐయస్ టిఈ కిట్స్ విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ అభిచరణ్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రధాన కార్యదర్శులు నిషాత్ సుల్తానా,సిద్దార్థ,100 మంది విద్యార్థులు ఫెస్ట్‌లో పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే కేసులు నమోదు చేయండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-ఆత్మకూరు

నేరారోపణతో వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పరకాల ఏసీపీ కిశోర్, సీఐ సంతోష్ మొక్కను అందించి స్వాగతంపలికారు. అనంత రం సిబ్బందికి పోలీస్‌శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్‌ను పోలీస్‌కమిషనర్ పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ముందుగా రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చి న ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు. అలాగేపెండింగ్‌కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివార ణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటి దర్యాప్తు వివరాలను పోలీస్‌కమిషనర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్.సంతోష్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీ లించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీతో పనిచేయాలని, పోలీస్‌శాఖ కీర్తిప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు.

ఈ తనిఖీల్లో ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, పరకా ల ఏసీపీ కిషోర్‌కుమార్, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సంతోష్, ఎస్ఐ పరమేశ్వర్‌తో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





వేలేరు పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్

నవతెలంగాణ-వేలేరు



వేలేరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందం బుధవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేలేరు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ స్టేషన్లోని ఆయుధాలు పనిచేసే విధానాన్ని వివరించారు. పోలీస్ సిబ్బంది చొరవతో మండలంలో చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం జి రాజన్న, ఉపాధ్యాయ బందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య రుగ్మతలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థులు మనోవ్యాధి మానసిక ఆరోగ్య రుగ్మతల పై అవగాహన కలిగి ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహాసిత్ అన్నారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య రుగ్మతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహాసిత్ మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న పిల్లలు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, ఒత్తిడికి గురైతే తీవ్ర బాధపడుతూ అగాయత్యాలకు పాల్పడతారని అన్నారు. అలాగే మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు బుగ్గిపాలు పాలవుతాయి, మిమ్మల్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు కడుపుతో మిగిల్చిన వారి అవుతారని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఏకాగ్రతతో ముందుకుసాగాలన్నారు. కావున ఏదైనా మానసిక ఒత్తిడి ఉన్నట్లయితే టెలిమాస్ సేవలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు 14416కు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కే.స్పందన, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి,హెచ్ఎస్ సంపత్ ఏఎన్ఎంలు సునీత, ఉమా, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికి ఆహారాన్ని అందించడంలో వ్యవసాయం కీలకం

నవతెలంగాణ-హసన్‌పర్తి



భారత దేశంలో 140కోట్ల మందికి ఆహారాన్ని అందించడంలో వ్యవసాయం కీలకం అని ఎస్సార్ యూనివర్సిటీ చాన్స్ లర్ వరదరెడ్డి అన్నారు.బుధవారం ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకి,వారి తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వరదరెడ్డి మాట్లాడుతూ పరిమిత భూమి నుండి అధిక ఉత్పత్తి సాధించడంలో వ్యవసాయ శాస్త్రవేత్తలే ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు విద్యావిధానం, వసతులు, వ్యవసాయ కళాశాల అందుబాటులో ఉన్న అవకాశాలను పరిచయం చేయడమే లక్ష్యంగా నిర్వహించబడిందని తెలిపారు.ఈ సమావేశంలో డీన్ డాక్టర్ భూపాల్‌రాజ్ ప్రసంగిస్తూ 6వ డీన్ కమిటీ నివేదిక ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల కౌశల్యాల అభివద్ధికి దోహదపడే కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా వారికి పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలను అందుతాయి అన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న 75 శాతం మంది విద్యార్థులు వివిధ కంపెనీలు, పరిశ్రమలలో నియమించబడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి మాట్లాడుతూ ఎస్సార్ యూనివర్సిటీలో విద్యార్థులకు అన్ని ఆధునిక వసతులు అందుబాటులో ఉంటాయని, వ్యవసాయ రంగంలో వారు ఏదైనా చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్‌కు అంగన్‌వాడీ కేంద్రాలే పునాదులు

• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాదులు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి హనుమాన్‌నగర్-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పౌష్టికాహారం పంపిణీ, పిల్లల హాజరు, పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆహార నాణ్యత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యల పట్ల అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు బాలల భవిష్యత్తును నిర్మించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు. చిన్నారులకు క్రమం తప్పక ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించాలని, ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి బాలామృతం అందించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టర్‌కు అంగన్‌వాడీ కేంద్ర సమస్యలను సిబ్బంది వివరించారు. చిన్నారులకు కుర్చీలు, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు కల్పిస్తామని, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రీస్కూల్ చిన్నారులకు మెప్మా ద్వారా యూనిఫామ్స్ అందచేస్తామని తెలిపారు. క్రమం తప్పక అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి సేవలను పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే బాధ్యత ప్రతి వైద్య సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించేలా బయో మెట్రిక్ హాజరు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలో సమయ పాలన పాటించనట్లు గుర్తించిన వైద్యాధికారి నిహారిక, స్టాఫ్ నర్సు జి సంధ్యారాణి, ఫార్మసిస్ట్ వి చైతన్య, సహాయక సిబ్బందికి, ఓపి ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీస్ జారి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించారు.

సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో 172 సీట్లు భర్తీ చేయుటకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో నేడు(గురువారం) ఉదయం 11 గంటలకు అడ్మిషన్ల భర్తీపై నిర్వహించనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లుపై ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా అవకాశాలున్న కోర్సులను ప్రభుత్వం అధ్యయనం చేసి ఈ సంవత్సరం నూతనంగా 6 కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 10వతరగతి ఆపై విద్యార్హతలున్న వారు అర్హులని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని చెప్పారు. భూపాలపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన యువత కు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామనిఅధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఐటీఐ ప్రిన్సిపల్ జుమ్లా నాయక్, డిఆర్డిఓ అవినాష్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూలు వేగవంతం చేయాలి

భూపాలపల్లి డిఎల్పీఓ విరభద్రయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయాలని, ఈనెల చివరి నాటికి 50శాతం పన్నులు వసూలు చేయాలని డీఎల్ పీఓ వీరభద్రయ్య పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో మల్లారం గ్రామ పం చాయతీ కార్యాలయంలో పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సంద రరేగా డీఎల్పీఓ మాట్లాడారు. ఇంటి పన్నులు డిసెంబర్ నాటికి 100శాతం పూర్తి చేయాలని కార్యదర్శి రాజుకు సూచించారు. విద్యుత్ స్తంబాలకు వి ద్యుద్దీపాలు దీపావళి నాటికి పూర్తి స్థాయిలో అమర్చాలని అన్నారు. గ్రామా ల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధవహించి, ఎక్కడా మురుగునీరు నిల్వకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై అలసత్వం వహిస్తే ఉపేక్షింది లేదని ఆయన హెచ్చరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

• జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ నితీష్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలను భూపాలపల్లి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ నితీష్ కుమార్, రీజనల్ మేనేజర్ సివిఎస్ చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ బి దేవేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో నూతన బరోడా బ్యాంక్ శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా రితేష్ కుమార్ మాట్లాడుతూ... భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంత ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావం కలిగి ఉండి, ఖాతాదారులకు సేవలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది జె తిరుపతి, ఎం రచన ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ గ్రామపంచాయతీలో సీసీ కెమెరాల మానిటర్ మాయం

తాళాలు పగలగొట్టి ఎత్తుకెళ్లిన వైనం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో సీసీ కెమెరాలకు ఉపయోగించే 45 ఇంచుల మానిటర్ మంగళవారం రాత్రి నుండి మాయమైంది. పంచాయతీ కార్యదర్శి రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం. గాంధీనగర్ గ్రామంలో 15 రోజుల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. దానికి కావలసిన మానిటర్ మొత్తం సెట్ చేసి పెట్టామన్నారు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామపంచాయతీ తాళాలు పగలగొట్టి 45 ఇంచుల టీవీ మానిటర్ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బుధవారం వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయని. మానిటర్ కనబడకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లకు కమిటీలు

• మండల స్థాయిలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
• సన్న ధాన్యం గుర్తింపునకు మైక్రోమీటర్లు
• మండలంలో 10,448 ఎకరాల్లో సాగు



నవతెలంగాణ-మల్హర్‌రావు

సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీన్ని 2024-25 వానాకాలం సీజన్ నుంచే అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను వేర్వేరుగా ఏర్పాటు చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఆయా కేంద్రాల్లో కొనుగోళ్ల పరంగా ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా మండలస్థాయిలో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్సై, ఏఈవోలు, ఐకేపీ ఏపీఎంలు, పీఏసీఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, సీఈవో, డీసీఓ అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. సన్న ధాన్యంపై అనుమానం ఉంటే కేంద్రానికి కేటాయించిన మైక్రోమీటర్ ద్వారా రైతు, ఏఈవో, కేంద్ర నిర్వాహకుల సమక్షంలో ధాన్యం గింజను మైక్రోమీటర్ కొలుస్తారు. వడ్లను మిల్లులకు తరలించే క్రమంలోనూ గన్నీ సంచులపై సన్నరకం అయితే 'ఎస్', దొడ్డు రకం అయితే 'డి' అని గుర్తులు పెడతారు. ధాన్యం పొట్టు తీసి పొడవు, వెడల్పు నిష్పత్తి లెక్కిస్తే 3 కన్నా తక్కువ ఉంటే దొడ్డు రకం, ఎక్కువ ఉంటే సన్న రకం ధాన్యంగా గుర్తిస్తారు. మండల వ్యాప్తంగా పీఏసీఎస్, డీసీఓ ఆధ్వర్యంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి తేమ కొలిచే, ధాన్యం శుద్ధి చేసే యంత్రాలు, గన్నీ సంచులతోపాటు ఈసారి అదనంగా టార్పాలిన్లు, సన్నరకం ధాన్యాన్ని కొలిచే మైక్రోమీటర్లను కేటాయించారు. ధాన్యం రాకను బట్టి అదనంగా కేంద్రాలు పెంచే వెసులుబాటు కల్పించారు. ఈసారి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేలా కసరత్తు చేస్తున్నారు. అలాగే రైతులు ఫిర్యాదు చేసుకునేలా కలెక్టరేట్‌లో కం ట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నారు. కేంద్రాలను నిత్యం తనిఖీ చేసేలా జిల్లాస్థాయి అధికారులతో పర్యవేక్షణ బృందాలను నియమించనున్నారు.

మండలవ్యాప్తంగా వరి సాగు ఇలా....

సాగు విస్తీర్ణం	-10,448 ఎకరాలు
సన్న రకం	-8,200 ఎకరాలు
రానున్న దిగుబడి	-30 వేల క్వింటాళ్లు
దొడ్డు రకం	-2,248 ఎకరాలు
రానున్న దిగుబడి	-5వేల క్వింటాళ్లు
కొనుగోలు కేంద్రాలు	22
ధాన్యం మద్దతు ధర	ఎ-గ్రేడ్‌కు రూ.2,320, సాధారణం : రూ.2,300



సాగు విస్తీర్ణంపై అనుమానాలు...

సన్న రకం వరి సాగు చేసిన విస్తీర్ణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏఈవోలు క్షేత్రస్థాయిలో తిరిగి, వివరాలు నమోదు చేసినప్పటికీ వరి పంటను చూసి ఏది సన్న రకమో, దొడ్డు రకమో గుర్తించలేని పరిస్థితి. రైతులు చెప్పిన వివరాల ప్రకారమే సన్నాల సాగు విస్తీర్ణాన్ని నమోదు చేశారు. ప్రభుత్వం క్వింటాలు రూ.500 బోనస్ ప్రక టించిన నేపథ్యంలో ఎక్కువ విస్తీర్ణాన్ని చెప్పారని సమాచారం. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చాకే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలి

• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2024-25 వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా పౌర సరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, తూనికలు, కొలతలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాలను సకాలంలో, వేరువేరు కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయడానికి కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, రకాలను గుర్తు పట్టేందుకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

నవంబర్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున, ముందస్తు చర్యలతో పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణను మండల, జిల్లా అధికారులు పర్యవేక్షణకు నియమించనున్నట్లు తెలిపారు. రవాణాకు ఓపిఎంఎస్ ఎలాంటి తప్పులు లేకుండా నమోదులు చేయాలని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం గుర్తించడానికి వీలుగా పరికరాలు ద్వారా పరిశీలన చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్‌వేర్ ను డౌన్లోడ్ చేసుకొవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని ఆయన ఆదేశించారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సన్న, దొడ్డు రకాలు గుర్తించడం, కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, డీఆర్‌డీఓ అవినాష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తూనికల కొలతలశాఖ అధికారి శ్రీలతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య

నవతెలంగాణ-చిట్యాల



దళితుల అభివృద్ధికి కృషి చేసే ఏకైక పార్టీ, ప్రభుత్వం కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ జయశంకర్-భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని వి ధంగా దళితులకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధి ఆకాంక్ష నెరవేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ, ఉస్మానియా యూనివర్సిటీకి దళిత వర్గానికి చెందిన ప్రొఫెసర్ పురుషోత్తంకు వీసీ బాధ్యతలు అప్పగించడం హర్షనీ యమని అన్నారు. రాబోయే రోజుల్లో సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో దళితుల అభివృద్ధికి, లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు , ఇతర సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కళాశాలను పరిశీలించారు. మోడల్ పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో భోజనం ఎలా ఉందని, ఉపాధ్యాయులు చదువు ఎలా చెపుతున్నా రని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలలో బెంచీలు లేవని, తలుపులు చెదలు పట్టి పోయాయని, ఫ్రిడ్జ్ పనిచేయడం లేదని, ఫ్యాన్లు రిపేర్‌లో ఉన్నాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా ఉన్నత అధికారికి ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. పాఠశాలకు కావాల్సిన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు కట్టెల పొయ్యితో వంటలు వండి ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరమ్ జిల్లా కన్వీనర్‌గా గడ్డం స్వరూప

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరమ్ జయశంకర్-భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా గడ్డం స్వరూపను ఎన్నికున్నట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీని వాస్‌రావు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గడ్డం స్వరూప మాట్లాడుతూ.... కళాకారుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని, ఉద్య మ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలకు కళాకా రుల దుందాం ఆటపాట లేకుండా ఏ కార్యక్రమం కొనసాగదని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కళాకారులు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. కళాకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట కార్యదర్శి సురేందర్ రెడ్డి, కన్వీనర్ యోల్ల పోశెట్టి ఉ మ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని స్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను మహదేవపూర్ ఎస్ఐ పవన్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, తెలంగాణ బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బి ప్రభారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఎస్సై పవన్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథంను పెంపొందించేందుకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు కలుగజేయడానికి ఇలాంటి పరీక్షలు ఉపయోగకరమని చెప్పారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందితే మూఢనమ్మకాలు వాటికవే అంతమవుతాయని చెప్పారు. జిల్లా చెకుముకి కన్వీనర్ బోట్ల సాంబయ్య పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఎక్కడైనా మూఢనమ్మకాలు పెచ్చరిల్లితే అక్కడి ప్రజలకు అవగాహన కల్పించడానికి జన విజ్ఞాన వేదిక సిద్ధంగా ఉంటుందని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులు ఎం మధు మాట్లాడుతూ మూఢ నమ్మకాలను తొలగించడానికి జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణా బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... సామాజిక రుగ్మతల్ని పారదోలడంలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. పాఠశాల స్థాయిలో 7/11/2024, మండలస్థాయిలో 21/11/2024, జిల్లా స్థాయిలో 28/112024న టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విజయవంతం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఎస్సీకాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, నవీన, లచ్చయ్య, వీరేశం, సమ్మయ్య, పూర్ణిమ, సహేద బేగం, అనిల్, లీలారాణి, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా లక్ష్మీ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో డబల్‌బెడ్ రూమ్ వద్ద ఉన్న కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా చీర్ల లక్ష్మి బాధ్యతలు చేపట్టారు. బుధవారం జిల్లా విద్యాధికారి నుండి నియామకపత్రాన్ని అందుకొని బాధ్యతలు స్వీకరించారు.



బ్యాంక్ బీమా పథకాలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎనకపల్లి గ్రామంలో బుధవారం బ్యాంకు పథకాలు, పొదుపు బీమాపై నాబార్డ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సూరారం శాఖ ఆధ్వర్యంలో కళాకారులతో విస్తృత ప్రచారం చేపట్టారు. బ్యాంక్ ప్రవేశపెట్టిన జీవనజ్యోతి, జీవన్ సురక్ష, ఇతర బీమా పథకాలపై, బ్యాంకు పొదుపు ఖాతాలపై కళాకారులచే గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జి శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది సత్యనారాయణ, సడవలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని బీఆర్ఎస్ ముచినీపర్తి గ్రామ అధ్యక్షులు ఇంగిలి నర్సింగరావు తండ్రి లాలయ్య మృతిచెంది ఏడాది అయింది. అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పసరగొండ రమేష్, చిట్యాల గ్రామానికి చెందిన హెూంగార్డు ముత్యాల మొగిలి మిత్రుడు సాంబయ్య తండ్రి నరసయ్య, చైన్‌పాక గ్రామానికి చెందిన మహిళా సంఘం సీఏ గుర్రం రామస్వామి కుమారుడు రాహుల్ ఇటీవల కాలంలో మృతిచెందారు. బాధిత కుటుం బాలను గురువారం మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ కలిసి పరామర్శించారు. వారి వెంట నాయకులు పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, బానోత్ శ్రీనునాయక్, దామెర రాజు నోముల నాగరాజు, వలబోజు నరేష్, గుండకరి రాజు, సాంబయ్య రాములు రాయకొమురు, రమేషు, బొజ్జాపెల్లి వినోద్, శశి, తదితరులు ఉన్నారు.

క్రీడా స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యేకు యువత వినతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో క్రీడా స్థలాన్ని కేటాయించాలని బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు స్థానిక యువత వినతి పత్రం అందజేసింది. మండల కేంద్రంలో క్రికెట్, బాల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, క్రీడలు ఆడేందుకు తాము ముందుకు వచ్చామన్నారు. వ్యాయామం చేసేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రతిరోజు పాఠశాలలో క్రికెట్ ఆడటం వల్ల పాఠశాల ఉపాధ్యాయులు తాళాలు వేసుకొని వెళ్తున్నారని దీంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. రన్నింగ్, వాకింగ్ తదితర వ్యాయామాలు చేసేందుకు, క్రీడలు ఆడేందుకు క్రీడాస్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సాయి శివ, దశరథం, నరేందర్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డిఈవో



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జనగామ జిల్లా విద్యశాఖాధికారి కె.రాము సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 పరీక్షల నేపథ్యంలో బుధవారం పాఠశాలను తనిఖీ చేసి, పిల్లలు రాసిన జవాబు పత్రాలను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి కృష్ణ, ప్రిన్సిపల్ తోటకూర స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకు రైస్‌మిల్లులు కేటాయించాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్



నవతెలంగాణ-జనగామ

జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులు కేటాయింపు చేయాలనీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్లో రైతుసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ జనగామజిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సుమారు 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సెంటర్లలో రైతులకు మౌలిక సౌకర్యాలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతీ సంవత్సరం ధాన్యం తరలించేందుకు రవాణా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఆ సమస్య పునరావృతం కాకుండా ధాన్యంతరలించేందుకు వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం కాంట అయిన వెంటనే వారికి ధాన్యం కొనుగోలు పత్రం ఇవ్వాలని ఇవ్వాలని, ఎప్పటికప్పుడు ట్రక్‌షీట్ రాయాలని డిమాండ్ చేశారు. తాలు, మట్టి, చెత్త పేరుతో ధాన్యం బస్తాలు వెబ్రిడ్జ్ తూకాలు కోతలు పెట్టకూడదన్నారు. మిల్లులకు వచ్చిన ధాన్యం లారీలో ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, 40కిలోలు మాత్రమే బరువుకాంట వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-నర్మెట్ట

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే సాధ్యమని జనగామజిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగ నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం నర్మెట మండలంలోని మచ్చుపహడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జడ రమేష్‌తో కలిసి రూ.10లక్షల సీసీరోడ్డుపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహరెడ్డి మాట్లాడుతూ మాజీఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శంకుస్థాపన చేసిన కొద్దిరోజుల్లోనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, నాయకులు గొల్లపల్లి కుమారస్వామిగౌడ్, పరిదుల యాదయ్యగౌడ్, భుక్య జయరాం నాయక్, వలబోజ్ శ్రీనివాస్, చెవుల పర్శరాములు, బాల్‌సింగ్, దేవుల పల్లి భాగ్యలక్ష్మి, బుర్రరాజుగౌడ్, చింతకింది లక్ష్మీనారాయణ, కాసు చంద్రయ్య, బైరగోని మల్లేశం, బుర్ర నరేష్ గౌడ్, తీగుళ్ళ భూపతి రెడ్డి, భూపాల్ రెడ్డి, గంగం రాజిరెడ్డి, వాడపల్లి రాజు, గద్దలకుమార్, చెవుల సంపత్, చింతకింది ప్రవిన్, లింగాల ప్రశాంత్, గొల్లపల్లి నిఖిల్, రాయరపు చంద్రయ్య పాల్గొన్నారు.

8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-కొడకండ్ల

అక్రమంగా రేషన్‌కార్డు లబ్ధిదారుల నుండి 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయగా ఆ బియ్యాన్ని ఎస్సై చింతరాజు పట్టుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మస్రం యాదగిరి ఇంట్లో బీటీనగర్ చెందిన బానోత్‌గణేష్‌అక్రమంగా రేషన్‌బియ్యంను లబ్ధిదారులను కొనుగోలు చేసి తీసుకెళ్తున్న క్రమంలో పట్టుకొని భానోత్ గణేష్ పై కేసు నమోదుచేసి టాటాఏసీ వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎన్నో ఏండ్లుగా పార్టీ ఉన్నతికి శ్రమిస్తూ పార్టీయే ప్రాణంగా భావించే కార్యకర్తలకు తెలియకుండా ఏకపక్షంగా దొంగచాటు వేసిన కమిటీలను రద్దు చేయాలని కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా నాయకులు తాటికొండ సంపత్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పదేళ్లుగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ అండగా ఉన్నామని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగా పార్టీలో చేరి, ఇష్టానుసారంగా ఏకపక్షనిర్ణయాలు తీసుకుంటూ ఉంటే పార్టీకి రాబోయే కాలంలో నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికైనా కొత్త పార్టీలో చేరిన వారి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం : ఎస్ఐ



నవతెలంగాణ-పాలకుర్తి

శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా ప్రజల సహకారం తీసుకుంటానని ఎస్ఐ దూలం పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం పాలకుర్తి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆయన పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భదతల విషయంలో రాజీపడేది లేదని స్పష్టంచేశారు. నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి పెడతామని, గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణాచేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాలు, గుడుంబా గుట్కా అమ్మకాలను సహించబోనని ఉన్నారు.

ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ ను ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు చి దురాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, సహాయ కార్యదర్శి కత్తుల యాకయ్య, సలహాదారు రాపోలు రాంబాబు, ఎడవెల్లి సోము, గజ్జి రాజు, మామిండ్ల సోమయ్యతోపాటు భూమరుసేందర్, మెరుగు మధుసూదన్, రాపోలు లక్ష్మణ్, జమాలుద్దీన్, బిక్షపతిలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన పవన్‌కుమార్‌ను పోలీస్‌సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కార్యకర్తకు చరవాణిలో ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని బోడోనీకుంట గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బానోత్ రవి రోడ్డు ప్రమాదానిక గురై గాయాలు కాగా చికిత్స నిమిత్తం అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చరవాణిలో ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరవాణిలో మాట్లాడుతూ నీ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్‌నాయక్, కొడకండ్ల పట్టణఅధ్యక్షుడు రవీందర్, మొండ్రాయి అధ్యక్షుడు మచ్చ మల్లేష్, రామన్న గూడెం గ్రామ అధ్యక్షుడు జిట్టబయిన లింగయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుగంటి యాదగిరి, ఉప్పలయ్య తల్లి సోమనర్సమ్మ బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ,మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ,నాయకులు బస్వ మల్లేష్ ,కృష్ణ మూర్తి తదితరులు ఉన్నారు.

రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్



నవతెలంగాణ-జనగామ

రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. బుధవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తిమార్కెట్ యార్డులో ఐకేపీ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతుకు గిట్టుబాటు ధర వర్తించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొల్లూరు నరసింహులు, పాలకవర్గ సభ్యులు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బి.నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

- జనగామ జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలి
- 10/10 సాధించేందుకు కష్టపడాలి
- ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి
- ఎంఏఎస్ పరీక్షకు సన్నద్ధం చేయండి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తిర్ణత ఫలితాలు, జాతీయ సాధన సర్వేలో జిల్లాకు మంచి ర్యాంక్ వచ్చేందుకు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరెట్‌లో ఒరియేంటేషన్ ప్రోగ్రాం ను ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తిర్ణత సాధించిన హెచ్‌ఎంల నుండి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎలాంటి ప్రణాళికతో ముందుకు వెళ్ళారో ముందుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని అన్ని రకాల విద్యాసంస్థల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విజయోస్తు కార్యక్రమంను రూపకల్పన చేశామని, దీని ద్వారా ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయులు ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. ఆ దిశగా హెచ్‌ఎంలు, ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల1 నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరగాలన్నారు. డిసెంబర్ నెల చివరి వరకు పదవ తరగతి సిలబస్ అయిపోవాలన్నారు. అభ్యాస దీపిక పుస్తకంలో ఉన్న ప్రశ్నల పైన ప్రతీ శని వారం స్లిప్‌టెస్ట్‌లు అలాగే గత ఐదేళ్ల పరీక్ష పేపర్ ల మీద విద్యార్థులకు ఫిబ్రవరి వరకు టెస్ట్‌లు పెట్టాలన్నారు. డిసెంబర్ 10 నుండిమోటివేషన్ తరగతులు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను ఆ స్కూల్ లో ఉన్న టీచర్లకు ఇద్దరు,ముగ్గురు విద్యార్థుల చొప్పున అప్పజెప్పి ఆయా విద్యార్థులు స్కూల్ వస్తున్నారా లేదా, వారు ఏ సబ్జెక్ట్‌లో వీక్ ఉన్నారనే తదితర అంశాల మీద టీచర్ లు అవగాహన తెచ్చుకొని పరీక్షల సమయం వరకు ఆయా విద్యార్థులు ఇంప్రూవ్ అయ్యేలా చూడాలన్నారు. పరీక్షల్లో అన్ని సమాధానాలు కరెక్ట్‌గా రాసినప్పటికీ హ్యాండ్ రైటింగ్ సరిగ్గా లేక మార్కులు తగ్గుతున్నాయని.. అలాంటి విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్ అయ్యేలా టీచర్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఎన్ఏఎస్ పరీక్ష గురించి మాట్లాడుతూ జాతీయ సాధనా సర్వే డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు ఏకకాలంలో జరిగే పరీక్షలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపించేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నెలరోజులపాటు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను బాగా ప్రిపేర్ చేయాలన్నారు. బోధనతో పాటు విద్యార్థుల హాజరుపై దృష్టిపెట్టి 3,6,9 తరగతి విద్యార్థులందరు పరీక్ష రాసే విధంగా రెగ్యులర్ గా స్కూల్ కి వచ్చేలా మానిటరింగ్ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు మాథ్స్‌లో పేర్కొన్న సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేయలన్నారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన అభ్యసన సామాగ్రినితరగతి గదిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు.

ఇప్పటివరకు జిల్లాస్థాయిలో 3ప్రాక్టీస్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగిందని, నవంబర్ 8, నవంబర్ 21 తేదీలలో మరో రెండు పరీక్షలు నిర్వహిస్తామని, ఈ పరీక్షల్లో 80శాతం పైగా విద్యార్థులు ఆ తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించే విధంగా తరగతి గదిబోధన చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు జరిగిన మాక్ టెస్ట్ ల్లో విద్యార్థుల పురోగతి బాగుందన్నారు. ఇదే స్ఫూర్తి తో డిసెంబర్‌లో జరిగే ఫైనల్‌పరీక్షబాగా రాసేలా చూడాలన్నారు. నవంబర్ నెలలో నిర్వహించే కాంప్లెక్స్ మీటింగ్ లలో పాఠశాల వారీగా విద్యార్థుల ప్రగతి ఏ రకంగా ఉందో సమీక్ష చేసి ఎక్కడెక్కడ విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక బోధన చేసి ఆ సామర్థ్యం సాధించే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. జాతీయ సాధన సర్వేలో అందరు విద్యార్థులు పాల్గొనేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో డీఈవో కె.రాము,అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ రవికుమార్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ జి.చంద్ర భాను, ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.రాజు,క్వాలిటీ కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాస్, బాలికా విద్య కోఆర్డినేటర్-గౌసియా, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఎంఈఓలు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోవాలి

- జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్



నవతెలంగాణ-జనగామ

బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై వ్యాపారస్తులు దరఖాస్తు చేసుకోవాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ముందస్తు చర్యలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో బాణాసంచా దుకాణదారులు, రిటైల్‌షాప్‌ఓనర్లు, గోడౌన్ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ దుకాణదారులు విధిగా నియమ నిబంధనలు పాటించాలన్నారు.తాత్కాలిక బాణాసంచా విక్రయాలకు అనుమతికోసం ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్ఓసి పొందాలన్నారు. స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు అయితే పక్కవారి అనుమతితో పాటు పూర్తి చేసిన దరఖాస్తుల చేసుకుంటే దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారన్నారు.

ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపిలు పార్థసారథి, భీమ్‌శర్మ, అగ్నిమాపక శాఖ అధికారులు, సీఐలు వేణు, శ్రీనివాస్ రెడ్డి, అబ్బయ్య, దామోదర్ రెడ్డి, ఎస్ఐ రాజేష్, బాణాసంచా దుకాణాల యజమానులు, రిటైల్‌షాప్ ఓనర్లు, గోదాముల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ సి.నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయం నుండి బిసి కమిషనర్ సభ్య కార్యదర్శి బాలమాయ దేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయము నుండి కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇది అన్నివర్గాలకు చెందిన సర్వేఅని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ రెండవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ కలెక్టరేట్లో ఎంపీ, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ సర్వేపై అవగాహన పరచాలని కలెక్టర్లకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ను సమగ్రంగా పూరించి 5సెట్లను హన్మకొండ కలెక్టరేట్‌లో నవంబర్ 2న సమావేశం ఉదయం 10గంటల నుండి 4గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బీసీ కమిషన్‌కు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏ హోదాతో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు ?

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఏ హోదాతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల లక్ష్మణ్‌గౌడ్ ఆగ్రహంవ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనగామ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినా బుద్ధి రాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా మీకు ఒక్కసారి కాదు నాలుగు ఎన్నికల నుండి మిమ్మల్ని జనగామ ప్రజలు ఛీకొట్టినా సోయి రావడం లేదని విమర్శించారు. శాసనసభ్యులుగా ఓడిపోయినా మీకు రేవంత్ ప్రభుత్వం ఓడిపోయినా ఎమ్మెల్యే అభ్యర్థులకు ప్రోటోకాల్ ఉందని ఏమైనా జీవో తీసుకువచ్చిందా ? అని ప్రశ్నించారు. రాజ్యాంగ విలువలను తుంగలోతొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కొమ్మూరి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందన్నారు. నాలుగు పార్టీలుమారిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కెసిఆర్ హరీష్ రావు కేటీర్ పల్లా గురించి మాట్లాడే అర్హత లేదు అని అన్నారు.

మీరు ఇప్పుడు చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే హోదా కూడా కెసిఆర్ పుణ్యమే. అది గుర్తు పెట్టుకోండి.మీరు రైతు ప్రభుత్వం అని చెప్తేనే సిగ్గు అనిపిస్తుంది రైతులకు రైతు భరోసా ఎగొట్టిన రేవంత్ ప్రభుత్వం. గ్రామాల్లోకి వెళ్ళితే రేవంత్ ప్రభుత్వంని ఛీకోడుతున్నారు. దొంగ హామీలు ఇచ్చి గద్దె నెక్కారు రైతులు ఎంత తప్పు పని చేసాం అని బాధ పడుతున్నారని ఆందోళన చెందారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన తరాల మమత జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవడంతో బుధవారం కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు తో పాటు పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య, సలేంద్ర వెంకన్న, కమ్మగాని రమేష్ గౌడ్, కామారపు సునీల్, పులి గణేష్, వ్యాపారస్తులు కాటబత్తిని సోమేశ్వర్ తదితరులు మమత మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులు తరాల భాస్కర్, తరాల చంద్రబాబు లను పరామర్శించి ఓదార్చారు. మమత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం నేలపోగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ఆకుల నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 75 కేజీల బియ్యం సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ దళితరత్న డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఓబీసీసెల్ సభ్యులు జోగురాజు, గ్రామ కోశధికారి బాకి అశోక్, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య గోగు కొమురయ్య ఆకుల వెంకన్న గుగ్గిల్ల నాగేష్ గొలనకొండ నాగరాజు, తేరాల శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు మైల రాజు, యూత్ ఉపాధ్యక్షులు పన్నీరు అరుణ్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంటిజెంట్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులుగా హరిప్రసాద్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలో ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిలో కాంటిజెంట్ వర్కర్ గా పనిచేస్తున్న మండలంలోని శివునిపల్లికి చెందిన కొలనుపాక హరిప్రసాద్ నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెచ్1 యూనియన్ అనుబంధ సంఘమైన తెలంగాణ రాష్ట్ర కాంటిజెంట్ వర్కర్ల యూనియన్ ఒక భాగమన్నారు. ప్రాథమిక, ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంటిజెంట్ వర్కర్ల సమస్యలపై పోరాడతానని తెలిపారు.

తనకు రాష్ట్రఅధ్యక్షులుగా రెండోసారి ఎన్నికకు సహకరించిన హెచ్1 రాష్ట్ర అధ్యక్షులు సాయిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, కాంటిజెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళ భద్రతచట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మహిళా కన్వీనర్ దాసగాని సుమ

నవతెలంగాణ-దేవరుప్పుల

మహిళలపై జరిగే దాడులకు నివారణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మహిళా కన్వీనర్ దాసగాని సుమగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలోమహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రోజురోజుకి మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతునేఉన్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో మెరుగ్గా పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి సమస్యలు మహిళలకు ఇంతగానో ఇబ్బందికరంగా మారిందని అన్నారు .పాలకవర్గాలు తక్షణమే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహిళలపై ప్రత్యేకంగా చర్చలు జరిపి రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ కీర్తన, నాయకులు మానస, ధన్వంతి, చందన, కావ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు మొరం టిప్పర్ల పట్టివేత



నవతెలంగాణ-దామెర

దామెర శివారులోని పెట్రోల్ పంపు వద్ద లాదెళ్ల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న రెండుమొరం టిప్పర్ల ను ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాహనాలను దామెర ఎస్సై కొంక అశోక్ పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించు కోవాలని సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామని పేర్కొన్నారు. దళారుల మాటలు నమ్మి మోస పోవద్దని తెలియజేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న అన్నిసబ్సిడీలను ఎత్తేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇస్తానని ఇవ్వకపోవడం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిఇస్తానని చెప్పి ఎగనామం పెట్టడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాల తీసుకువచ్చిన జాతీయ పార్టీకి సహకరించిన కెసీఆర్‌కి చెల్లు తుందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు చేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, పీఏసీ చైర్మన్ పూర్ణచందర్, డిపిఎం వినీత, ఏపీఎం నాగేశ్వరరావు, కాంగ్రెస్ టౌన్ పార్టీ అధ్యక్షుడు మహాత్మా చారి జిల్లా నాయకులు జంగిటి విద్యనాథ్, గాలి కృష్ణ, ఇజ్జగిరి రాములు, చల్ల రమేష్ రెడ్డి, గుర్రం బాలరాజు, దాచేపల్లి రాజయ్య, దాచేపల్లి నరసింహారావు, దాచేపల్లి అశోక్, ఎండి యాకూబ్, ఆముదాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
గురువారం అక్టోబర్ 24, 2024 www.navatelangana.com

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డీఐపీసీ) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశం జరిగింది, ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ- ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (12) మందికి రూపాయలు-41, 26,216/- లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సీ)ముగ్గురికి రూ.8,47,615/- లక్షలు, మొత్తం 49,లక్షల 73వేల 831/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (15) మంది ఎస్సీ, ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పీఎం విశ్వకర్మ, టీప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎ.సత్యనారాయణ, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, టీపీవో సాయిరాం, ఎస్టీ, ఎస్సీ, సంక్షేమశాఖల అధికారులు, ఆర్టీవో సాయిచరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కురవి శ్రీవీరభద్ర స్వామిని దర్శించుకున్న సీఈవో వివేక్ దంపతులు

నవతెలంగాణ- కురవి



మహబూబాబాద్ జిల్లా ప్రజలందరికీ కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కురవి మండల కేంద్రంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామిని సతీసమేతంగా దర్శించుకున్నారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని సమస్త ప్రజలందరు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించామని తెలిపారు. శ్రీవీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాలు ఈఓతో మాట్లాడి భక్తుల సౌకర్యార్థం చేయవలసిన కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కిసాన్ పరివార్ కురవి మండల కో-ఆర్డినేటర్ గుగులోతు శివవర్మ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, మరిపెడ కో-ఆర్డినేటర్ మండల ఏడేలి వెంకన్న, వెంకటేశ్వర్లు, డోర్నకల్ మండల కోఆర్డినేటర్, రామ్మూర్తి, గొడుగు శ్రీనివాస్, జెర్రిపోతుల రంగన్న గౌడ్ రాందాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

ముగిసిన నామినేషన్‌ల పర్వం

అధ్యక్షస్థానానికి ఆరుగురు పోటీ

నవతెలంగాణ-తొర్రూరు



2024-26 సంవత్సరానికి గాను చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. బుధవారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ప్రధాన పోస్టులైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు పోటాపోటీగా నామినేషన్లు దాఖలయ్యాయి. అధ్యక్ష స్థానానికి తాజా మాజీ అధ్యక్షుడు మచ్చ సురేష్, చలువది సత్యనారాయణ, బిజ్జాల అనిల్, బిజ్జాల శ్రీనివాస్, దారం ప్రసాద్, బిజ్జాల అశోక్ లు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, శోభన్‌బాబులు నామినేషన్లు వేయగా కోశాధికారి పదవికి తాజా మాజీ కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వల్లపు మధులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈసందర్భంగా ఎన్నికల నిర్వహణ కన్వీనర్ పంజాల ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 25న నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం 4గంటల వరకు ఉంటుందన్నారు. అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు

నవతెలంగాణ-కురవి



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొద్గులగూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మన ఊరు మనబడి పనులను పూర్తి చేయాలని ఎస్ ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో -కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. మోదుగులగూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లోని పెండింగ్‌లో ఉన్న డైనింగ్ హాల్, వంటగది భవనం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థినిలకు డైనింగ్ హాల్, వంటగది లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతోపాటు జిల్లాలో ఎక్కడ కూడా మన ఊరు మనబడి పనులు కొనసాగడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ రివ్యూలు జరిపినా బూడిదల పోసిన పన్నీరు అయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మన ఊరు మన బడి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు ప్రవీణ్, నరేందర్, నికిత, సౌమ్య, పూజ,వరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా నలమాస యాకాంతం నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన నలమాస యాకాంతం గౌడ్‌ను సీపీఐ(ఎం) గ్రామకార్యదర్శిగా నియమించినట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు తెలిపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లిలో గ్రామశాఖ మహాసభ కొట్టం వెంకన్న అధ్యక్షతన బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడంతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రుణమాఫీ, గ్రామాలలో అభివృద్ధి కోసం వేస్తున్నటువంటి ఇందిరమ్మ కమిటీలో అన్ని పార్టీలకు అవకాశం కల్పించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిఎడల ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఈసంపల్లి సైదులు శాఖ సభ్యులు జానీ ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముండ్ల పొదలను తొలగించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

నైనాల గ్రామ చెరువు కట్టకు ఇరువైపులా ముండ్ల పొదలతో నిండి పాదాచారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే వాటిని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బాణాల యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నైనాల కట్ట మీద గ్రామ రైతులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నైనాల గ్రామం నుండి వందలాదిమంది రైతులు వ్యవసాయం సాగు నిమిత్తం అనునిత్యం ఊర చెరువు కట్ట పైనుండి వెళ్తూ ఉంటారని, కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లు దారికి ఇరువైపులా అల్లుకపోవటం వలన కట్ట మీద నుండి రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా ఇదే కట్టపై రైతులు కూలి పనికి ఒంటరిగా వ్యవసాయ భూములకు పోవడానికి కోతుల బెడద తీవ్రంగా ఉండి భయభ్రాంతులకు గురవుతున్నామని, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాలంటే ఊర చెరువు కట్ట తప్ప వేరే దారి లేదని ఇది ఒకటేనన్నారు. తక్షణమే ప్రభుత్వ స్పందించి కట్టకి ఇరువైపులా ఉన్న దట్టమైన ముండ్ల చెట్లను తొలగించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పెరుమాండ్ల బాబుగౌడ్, తోట నరసయ్య వెంకన్న(రామస్వామి), బత్తిని వెంకన్న, పుల్లయ్య, నాయకులు చిర్ర సత్యనారాయణ ఆవుల ఐలయ్య, యాసం రమేష్, పొన్నం యాకన్న, మామిండ్లపల్లి రవి ఉప్పలయ్య, జాగిరి నాగరాజు, ఆకుల కొమురయ్య, వంగ వెంకన్నలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం..

యూటీఎఫ్ కరపత్రాలు డోర్ స్టిక్కర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



టీఎస్ యూటీఎఫ్ తరపున నల్గొండ, ఖమ్మం, వరంగల్, నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని కోరుతూ బుధవారం మహబూబాబాద్ మండలం జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో కర పత్రాలు వడోర్ స్టిక్కర్ ఆవిష్కరణ చేశ్వారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోతు హరినాయక్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నట్టే రవి, పర్వతగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల లింగమూర్తి , ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, రవికుమార్, ఉమా మేడమ్, అక్షరం ప్రభాకర్, కృష్ణయ్య , ఆవారి శ్రీనివాస్, నాగవర్ధన్, రామాచారి, రాజేష్ , శ్రీలత మేడం పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఈనెల 25న చలో హైదరాబాద్ సీడీఎంఎ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలి

మున్సిపల్ కార్మిక సఘం జిల్లా కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపాలిటీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న కార్మికులు కలిసి మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. మున్సిపాలిటీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని రెండో పీఆర్సీలో కనీస వేతన రూ.26,000 ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, కార్మికులు చనిపోతే ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ సాయం కింద కుటుంబానికి ఆదుకోవాలని, కార్మికులకు అందించే రేయిన్ కోట్లు, స్వెటర్లు, సబ్బులు, బట్టలు కొబ్బరినూనె ఇతర సామాగ్రిని అందించాలని, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విద్యార్హత, నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా, శానిటరి ఇన్స్‌పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని, రాత్రిపూట పని చేసే కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలని, రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలలో జమ చేయడం లేదని, కార్మికులు చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదాలకు, అనారోగ్యాలకి గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, వైద్య సాయం అందించడం లేదని, మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈడిమాండ్లన్నీ అమలు చేయకుంటే రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోట శ్రీను, మున్సిపల్ కార్మికులు వి.చిరంజీవి తప్పెట శ్రీకాంత్, వెంగళరావు, శ్రీను, వీరన్న, తల్లు నాగేశ్వరరావు, శ్రీను, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించుకుందాం

ఓటు నమోదు, ప్రచార కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-నెల్లికుదురు



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ అన్నారు. గురువారం మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు, ప్రచార కార్యక్రమాలలో భాగంగా మునిగలవేడు ఉన్నత పాఠశాలలో కరపత్రం, డోర్ స్టికర్ ఆవిష్కరించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిగలవీడులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చట్ట సభల్లో ఉపా ధ్యాయ ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కావడంలో ముఖ్యపాత్ర వహించారని, అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుక గా ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏ సమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని, తన నియోజకవర్గ అభివృద్ధి నిధులను మొత్తం పాఠశాలల అభివృద్ధికే కేటాయించారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికి కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్‌తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తూ నేటి సమాజానికి. ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు షెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు. నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని అదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాపై అభ్యంతరాలను డిసెంబర్ 9 వరకు కొనసాగుతుందన్నారు. పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరలోగాని, ఫిబ్రవరి మొదటి వారంలో గాని జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల యూటీఎఫ్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు తమ బాధ్యతగా ఓటు నమోదు చేయించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. రానున్నరోజుల్లో జరగబోయే పోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌజ్..



కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్

ఆయుధాలు, నేరాలపై విద్యార్థినివిద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలతో బుధవారం మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్లలో అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ హాజరయ్యారు. మహబూబాబాద్ టౌన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాంశాలల విద్యార్థినివిద్యార్థులు దాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో ఆర్మ్డ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు, సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీస్ చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయు ధాల గురించి, ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9ఎం ఎం పిస్టల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తది తర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవ గాహన కల్పించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి కూడా అవగాహన కల్పించారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2024 గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



జన విజ్ఞాన వేదిక మహబూ బాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్- 2024 కు సంబం ధించిన గోడ పత్రిక (పోస్టర్) ను బుధవారం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు సాహితీ శ్రీనివాస్ మాట్లా డుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసంవత్సరము కూడా ఈ చెకిముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి ఇలా నాలుగు దశలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈపరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థిని, విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దక్పథం పెంపొ ందుతుందని తెలియజేశారు. కనుక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చదువు తున్నటువంటి 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థినివిద్యార్థులను పాల్గొనే విధంగా చూడాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు అన్ని పాఠశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యాలు సహకారించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పరీక్షను మొదట పాఠశాల స్థాయి నవంబర్ 7న, ఆ తర్వాత మండల స్థాయి నవంబర్ 21న, తర్వాత జిల్లాస్థాయి నవంబర్ 28న, చివరిగా రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14, 15, 16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో మండల జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పరీక్ష పత్రాల కొరకు మండల చెకిముఖి కన్వీనర్‌లను సంప్రదించవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా చెకుముఖి కన్వీనర్ ఆగుర్తి సురేష్ 9291653497 మొబైల్‌నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా చెకుముఖి కన్వీనర్ ఆగుర్తి సురేష్, జిల్లా విద్యా కన్వీనర్, రాష్ట్ర బాధ్యులు, బ్రహ్మంగారు, జిల్లా ఉపాధ్యక్షులు, కృష్ణ ప్రసాద్, పర్యావరణ కన్వీనర్ జంపాల యాకయ్య పాల్గొన్నారు.

గోపాలపురం లో సీపీఐ(ఎం)కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలి

నవతెలంగాణ-గార్ల:



పూట పూటకు పార్టీలు మారే ప్రస్తుతం ఉన్న స్వార్థపూరితమైన రాజకీయాలలో దేశ ప్రజలకు కమ్యూనిజమే ప్రత్యా మ్నాయమని సీపీఐ(ఎం) మండల కార్య దర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు బి.హరి, సీనియర్ నాయకులు కె.ఈశ్వర్‌లింగంలు అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో బుధవారం గడ్డం అశోక్ అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) గోపాలపురం శాఖ మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తూ ప్రభుత్వాలు మారుతున్నా నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ, అనేక ఇబ్బందులు ఎదురైనా నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని భావితరాలకు అందించడానికి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కృషి మరువలేనిదని చెప్పారు. కమ్యూనిస్టు శ్రేణులు ప్రజల సమస్యలపై నిరంతరం అధ్యయనం చేస్తూ వాటి సమస్యల పరిష్కారానికి సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గోపాలపురం గ్రామ పంచాయతీలలో సీపీఐ(ఎం) పార్టీ సర్పంచ్, ఎంపీటీసీలను గెలుచుకుందని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ(ఎం) పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుక వచ్చే విధంగా పార్టీ శాఖ అహర్నిశలు శ్రమించాలన్నారు. ముందుగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఇమ్మడి లక్ష్మయ్య ఎగురవేయగా, ఇటీవల మరణించిన జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈమహాసభలో మండల నాయకులు వీపీ వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్, శాఖ కార్యదర్శి బొబ్బా ఉపేందర్‌రెడ్డి, మండల, శాఖ కమిటీ సభ్యులు సీహెచ్.ఎల్లయ్య, వై.రామారావు, జడ శ్రీను, ఐ.వీరభద్రం, టి.నవీన్, జి.రవి, జి.కొండల్‌రావు, పి.వీరభద్రం, సీహెచ్.ఉపేందర్, వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు..

ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తాం

'నవతెలంగాణ'తో తహసీల్దార్ చంద్రరాజేశ్వర్

నవతెలంగాణ-దంతాలపల్లి



ప్రజలకు అందుబాటులో ఉండి తమ దృష్టికి వచ్చిన సమస్యలను తమ పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించడం, తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రత్యేకంగా 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఎవరు కూడా దళారులను ఆశ్రయించకుండా అధికారుల దగ్గర పనులు ఉంటే మండల ప్రజలు రైతులు నేరుగా కార్యాలయానికి వచ్చి అధికారుల దగ్గర పనులు చేయించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత కార్యాలయానికి వచ్చి పనులు చేయించుకోవాలని దరఖాస్తుదారులకు సూచించారు. అనాథ వృద్ధుల కు జనశక్తి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి హాజరై అనాథ పేదలను తన వంతు సహాయం చేసి వారికి అవసరమైన పనులు చేస్తానని హామీ ఇచ్చారు .

నవ:మండలంలో ఎన్ని చౌకదార దుకాణాలు ఉన్నాయి, రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయి?

తహసీల్దార్: చౌక దార దుకాణాలు ఉన్నాయి. వీటికి గాను అంత్యోదయ-541, తెల్ల రేషన్ కార్డులు- 8821 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

నవ:నెలలో ఎన్ని రోజుల వరకు చౌక దార దుకాణాల ద్వారా ప్రజలకు నిత్యవసరకులు పంపిణీ చేయాల్సింది.

తహసీల్దార్:ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు నిత్యవసర సరుకుల పంపిణీ చేయాల్సి ఉంటుందని. చౌక ధర దుకాణాలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలు వస్తే సమయం ఎక్కువ తీసుకోవడం జరుగుతుందన్నారు.

నవ:కార్యాలయంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి?

తహసీల్దార్: దంతాలపల్లి మండలానికి 13 పోస్టులు ఉండగా ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, సబ్‌ఆర్డినేటర్ మూడు పోస్టులు వేకేన్సీ ఉన్నాయి.

నవ: ప్రజలు, రైతుల నుండి ఎలాంటి సమస్యలు వస్తున్నాయి?

తహసీల్దార్: భూ సరిహద్దులు భూ సర్వే ఇతరత్రా సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి.

నవ: వర్షాకాలంలో కూలిపోయిన ఎన్ని ఇండ్లకు, గేదెలు, మేకలకు నష్టపరిహారం వచ్చిందని ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?

తహసీల్దార్: 33 మందిని గుర్తించగా 23 మందికి ఒక్కొక్కరికి రూ.16,500 చొప్పున చెల్లించామని తెలిపారు.

నవ: భూ రిజిష్టర్‌పనులు ఎలా కొనసాగుతున్నాయి.?

తహసీల్దార్:ప్రతిరోజు నాలుగు లేదా ఐదు భూ రిజిష్టర్ పనులు వస్తున్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేయడం జరుగుతుందన్నారు.

నవ:ప్రజలు, రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

తహసీల్దార్:ఎవరు కూడా (మధ్య వ్యక్తులకు) దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి అధికారుల దగ్గర పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు భూమికొనే వారు ముందుగా భూమి సర్వే చేయించుకోవాలని, భూమి రిజిష్టర్ ఎవరు పేరుమీద ఉందని తెలుసుకొని పరిశీలించుకోవాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటే కొనుగోలు చేసుకోవాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

మండలంలోని మడిపల్లి శివారు ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తోలుతున్నారనే సమాచారంతో బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్ కు తరలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర:



విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కొరిపల్లితండా ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. సరైన పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసుకుని, బోధనాభ్యాసన సామగ్రితో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటరమణ, సీఆర్పీ రమాదేవి పాల్గొన్నారు.

ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

నెల్లికుదురు పీఎస్‌లో ఓపెన్‌హౌజ్

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో పోలీస్‌శాఖ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపారు విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ఆయుధాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారి విధులు, అధికారాల గురించి క్లుప్తంగా తెలియజేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా చేయాలి, ఆయుధాలను ఏలా ఉపయోగించాలి, ఎప్పుడు వాడాలనే విషయాలను క్లుప్తంగా తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు అధికారుల గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్‌కుమార్, అధ్యాపక బృందం ప్రకాష్‌బాబు, కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధాకర్, బాబు, మహేందర్, శ్రీనివాస్, సతీష్, సుభాష్, అధ్యాపకేతర బృందం ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ, పోలీసు సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు



పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు,ఉపయోగించే వాహనాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి ప్రజలు, విద్యా ర్థులు అవగాహన ఉండాలని తొర్రూ రు సీఐ కె.జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌ను సీఐ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే తుపాకులు, ఆయుధాలపై ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాంజీనాయక్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి..

ఎస్పీ డాక్టర్ శబరీష్



నవతెలంగాణ-ములుగు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్‌డే)లో భాగంగా నేడు (గురువారం) ఉదయం 10:30 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనదని ఎస్పీ డాక్టర్ శబరీష్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీసులు, ఆసక్తిగల యువత ఈయొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడడంలో తమ వంతుగా రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రం అందిస్తామని తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం..

యువత ముందుకు రావాలి..

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-తాడ్వాయి

పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నేడు (గురువారం) ములుగు జిల్లా కేంద్రం లో ఎఆర్‌హెడ్ క్వాటర్‌స నందు నిర్వహించు రక్తదాన శిబిరానికి యువ కులు, విద్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి, విజయవంతం చేయాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ అమరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలతో జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు, మండలంలోని యువత, ఆటో యూనియన్ సభ్యులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో హాజరై రక్త దానం చేసి నిరుపేద జీవితాలకు, రోగులకు ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా రక్తాన్ని అందించేవారు రియల్ హీరోగా అభివర్ణించారు. కావున నేడు(గురువారం) జరుగు మెగా రక్తదాన శిబిరానికి హాజరై రక్త దానం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మేడారం హుండీల లెక్కింపు..

మొత్తం ఆదాయం రూ.26,81,640

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం సమ్మక్క-సారలమ్మ హుండీలను దేవదాయ శాఖ అధికారులు భారీ బందోబస్తు నడుమ బుధవారం లెక్కించారు. సమ్మక్క ఆదాయం రూ.13,85, 398, సారలమ్మ ఆదా యం రూ. 12,09,392, గోవిందరాజు ఆదాయం రూ. 39,519, పగిడిద్దరాజు రూ. 47,331, సమ్మక్క- సారలమ్మ మొత్తం వనదేవతల ఆదాయం రూ.26,81,640 లక్షలు ఆదాయం వచ్చినట్లుగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. జూన్ నెల 27 నుండి అక్టోబర్ 23, 2024 వరకు 4 నెలల్లో వచ్చిన మేడారం వనదేవతల ఆదాయమని తెలిపారు. కాగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పూజారులు చందా రఘుపతి, చంద గోపాల్, సిద్ధబోయిన స్వామి, కొక్కెర రమేష్, కృష్ణ, సిద్దబోయిన మునీందర్, కాక సారయ్య, కాక కిరణ్, కాక యువరాజ్, పెనక సురేందర్, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఇన్స్‌పెక్టర్ కవిత, సూపరింటెండెంట్ గుమ్మడవెల్లి క్రాంతి, ఎండోమెంట్ సిబ్బంది రాజేశ్వరరావు, జగన్, మధు, రఘుపతి, బాలకృష్ణ, కిషన్, వీరన్న సోలం సంపత్, కొప్పుల శ్యామ్ ఎండోమెంట్, రెవెన్యూల సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నిక





నవతెలంగాణ-తాడ్వాయి

పంచాయతీ కార్యాలయం సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని కామారం(పిటీ) గ్రామానికి చెందిన తాడ్వాయి పంచాయతీ సెక్రెటరీ రేగ రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం ఉపాధ్యక్షుడిగా మేడారం గ్రామపంచాయతీ కార్యదర్శి కొర్నేబెల్లి సతీష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు రేగ రాజశేఖర్, కొర్నెబెల్లి సతీష్‌లు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంచాయతీ కార్యదర్శుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మంగపేట:

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి బుధవారం అందజేశారు. మండలంలోని తిమ్మాపూర్, నరసింహసాగర్, రమణక్కపేట, చీపురుదుబ్బ, తొండ్యాల, చెరుపల్లి, తిమ్మంపేట మంగపేట, కమలాపురం గ్రామాలకు చెందిన సుమారు 12 మంది లబ్ధిదారులకు రూ.నాలుగు లక్షల 41 వేల 500 విలువచేసే చెక్కులను అందించారు. అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్‌రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీపీ హైదయ్ తుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షులు సదయ్ హుస్సేన్, మండల సీనియర్ నాయకులు వెంగల బుచ్చిరెడ్డి, కొమరం బాలయ్య, బసరికాని హరికృష్ణ, చిన్నపల్లి రాంబాబు, పూనెం రాము, లొంకా రాజు తదితరులు పాల్గొన్నారు.

జాకారం, బాణాలపల్లి గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

ఎన్పీడీసీఎల్ ఏఈ వేణుగోపాల్

నవతెలంగాణ-ములుగు

జాకారం, బాణాలపల్లి గ్రామాలలో అదనపు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మల్లంపల్లి ఎన్పీడీసీఎల్ ఏఈ వేణుగోపాల్ తెలిపారు. బాణాలపల్లి గ్రామంలో లోడ్ ఎక్కువ ఉన్నందున అదనంగా 1ఐ25 కేవీఏ సింగిల్ ఫేస్‌ట్రాన్స్‌ఫార్మర్‌ను కొత్తది (హనుమాన్ టెంపుల్ దగ్గర) ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. అదేవిధంగా జాకారం గ్రామంలో ఎక్కువ ఉన్నందున అడిషనల్‌గా 1ఐ25 కేవీఏ సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అనుప సాంబయ్య ఇంటిదగ్గర కొత్తది ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు ఏఈ తలిపారు. ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్ కె.భాస్కర్ రెడ్డి, లైన్‌మెన్ గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్



నవతెలంగాణ -ములుగు

ఇటీవల రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నూతన నియామకాలలో వాజేడు మండలంలో నియమితులైన ఉపాధ్యాయులు నిర్విరామంగా కృషి చేసి విద్యార్థుల అభ్యున్నతికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ఎస్‌టీయూ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శిరుప సతీష్‌కుమార్, ఏళ్ల మధుసూదన్‌లు తెలిపారు. వాజేడు మండలంలోని టేకులగూడెం, పేరూరు, లక్ష్మీపురం, చింతూరు, చిన్నగొల్లగూడెం, పెద్దగులగూడెం, చెరుకూరు, కొప్పుసురు, ధర్మవరం, ప్రగల్లపల్లి మొదలైన గ్రామాలలోని పాఠశాలల్లో వాజేడు మండల శాఖ అధ్యక్షులు గోవర్ధన్ ఆధ్వర్యంలో పర్యటించి నూతన ఉపాధ్యాయుల సభ్యత్వ స్వీకరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వారి ఉద్యోగ జీవితంలో కావలసిన సహకారాన్ని ఎస్‌టీయూ సంఘ పక్షాన నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం మండల శాఖ అధ్యక్షులు రామారావు, రమణయ్యలు పాల్గొన్నారు.

వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి



అవగాహన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం 2024 -25 ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్-ఎ రకానికి రూ 2320, సాధారణ రకానికి రూ.2300, సన్న రకానికి అదనంగా రూ.500 చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగొలు కేంద్రాల యందు సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలో సన్న దాన్యం నింపు గోనే సంచులకు ఎర్ర దారంతో కుట్టి వేయాలని, "ఎస్" అనే అక్షరం ముద్రించాలని, దొడ్డు దాన్యం నింపు గోనే సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న ధాన్యం దొడ్డు ధాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలని తెలిపారు. జిల్లా లో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 162 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెండు ఒకే కేంద్రంలో కొనుగోలు చేయడం కుదరదన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా వరి ధాన్యం సేకరణ జరగాలన్నారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏవిధంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ నిర్దేశించిన ఎఫ్ఎక్యూ ప్రమాణాలను అనుసరించి కొనుగోలు చేయాలని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు విషయంలో మిల్లులకు ధాన్యం తరలించే అంతవరకు ఏమైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తినా రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9347416178 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోళ్లకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 6 7 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్. మహేందర్‌జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌ఛార్జ్ సంపత్‌రావు, జిల్లా కోపరేటీవ్ అధికారి సర్దార్‌సింగ్, డీసీఎస్‌వో షాఫైజుల్ హుస్సేని, డీఎంసీఎస్ రాంపతి, ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ ప్రకార్ వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, ఎంవీఐ కిషోర్ బాబు, ఎల్డి ఎం.జయ ప్రకాష్, తహసీల్దార్లు, ఐకెపి జీసీసీ లీగల్ మెట్రాలజీ కార్మిక శాఖ, రవాణా శాఖ రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్, కాంట్రాక్టర్లు వివిధ సెంటం ఇన్‌ఛార్జ్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు సంక్షేమ భవన్‌లో బీసీ కులాల సమావేశం

జిల్లాలోని అన్ని బీసీ సామాజిక వర్గాలు హాజరు కావాలి

కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ-ములుగు

నేడు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో బీసీ కులాల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమాసమావేశానికి జిల్లాలోని అన్ని బీసీ సామాజిక వర్గాలు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. హైదరాబాదు నుండి బాల మాయాదేవి, కమిషనర్ బీసీ వెల్ఫేర్, బీసీ కమిషన్ చైర్మన్ వారి సభ్యులతో కలసి బుదవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ సూచనల ప్రకారంగా నవంబర్ 2న ఉమ్మడి జిల్లా హెడ్ క్వార్టర్ హనుమకొండ జిల్లాలో అన్ని కులాల యొక్క సామాజిక ఆర్థిక పరమైనటువంటి విషయాలను చర్చించడం కోసం బీసీ కమిషన్ విచ్చేస్తున్నారు. అన్ని కులాలకు సంబంధించినటువంటి ప్రతినిధులు ఎవరైతే ఉన్నారో వారందరూ కూడా ఆరోజు హాజరై వారివారి కులాలలో ఉండబడినటువంటి సమస్యలను రాజకీయ పరమైనటువంటి కావచ్చునని, సామాజికపరమైనటువంటి కావచ్చునని, ఆర్థికపరమైనటువంటి విషయాలను కూడా అన్ని చర్చించనున్నారన్నారు. జిల్లా లోని ప్రతినిధులు బీసీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లయితే దానికి పరిష్కార మార్గం దొరికే అవకాశాలు ఉన్నందున మీరందరూ ఆరోజు హాజరు కావాల్సిందిగా తెలిపారు. ఈ నేపథ్యంలోలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాలమేరకు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు బీసీ సంక్షేమ శాఖ సంబంధించినటువంటి సమావేశ మందిరంలో అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనైనదని, ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని కులాలకు సంబంధించినటువంటి ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా కోరారు. అదనపు సమాచారం కొరకు 7981152070 సిహెచ్. రవీందర్ రెడ్డి, జిల్లా బీసీసంక్షేమ శాఖ అధికారి, ములుగు సంప్రదించాలని తెలిపారు.

25న సీపీఐ(ఎం) పార్టీ ఎనిమిదవ మండల మహాసభ



తీగల ఆగిరెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా పోరాటాలే లక్ష్యంగా సమస్యల పరిష్కారమే ముఖ్యంగా ఈనెల 25న సీపీఐ(ఎం) పార్టీ ఎనిమిదవ మండల మహాసభను మండలంలోని పస్రా పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల మరణించిన జాతీయ, రాష్ట్ర, మండల, గ్రామీణ స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తల మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు పలికారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆగిరెడ్డి హాజరై మాట్లాడారు. గత సంవత్సర కాలంగా మండల వ్యాప్తంగా రైతన్న సమస్యలు, సాగునీటి సమస్యలు, గుడిసె పోరాటాలు, తాగునీటి సమస్యలు, దేశవ్యాప్తంగా రాష్ట్రంలో జరుగుతున్న పలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ అభివృద్దే ధ్యేయంగా కార్యకర్తలు నాయకులు, మహిళలు, నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు జరిగిన పోరాటాలు వాటి ఫలితాలు మునుముందు భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయం తదితర అంశాలపై మండల మహాసభలో వ్యూహరచన చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, పొదిల్ల చిట్టిబాబులు, హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ నాయకులు కడారి నాగరాజు, కాపా కోటేశ్వరరావు, అంబాల మురళి, రామచంద్రారెడ్డి, సోమ మల్లారెడ్డి, క్యాతం సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి, కోటం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శాస్త్ర చికిత్స తీసుకున్న వారికి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అశోక్ సూచనల మేరకు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ అందజేశారు. మండల కేంద్రంలోని గోవిందరావుపేట, పస్రా, కర్లపల్లి గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి ఖర్చుల నిమిత్తం వైద్య ఖర్చుల నిమిత్తం వారికి చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందిన వారిలో బానోత్ కమలమ్మ రూ.29 వేలు, ఎం అరుణ రూ.32,600, డి.భవాని రూ.37, 500, ఇల్లందుల సాయిబాబారూ.34 వేలు,. గుండెబోయిన మల్లయ్య రూ.50 వేలు, నోముల స్వరూప రూ.14 వేల 500, మాచర్ల భువనేశ్వరి రూ.25 వేలు బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సీనియర్ నాయకులు కణతల నాగేందర్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులు గుజ్జు వెంకన్న, జిల్లా నాయకులు సూరపనేని సాయిబాబు, జిల్లా నాయకులు దేపాక కృష్ణ, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, సింగిల్ విండో డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మహిళా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సునీత, మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలు వసంత, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వేంకటేశ్వర్‌రావు, బద్దం లింగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను, సింగాపురం కృష్ణ, శాంత, మిరియాల దామోదర్ రెడ్డి, తుమ్మల శివ, ఎండి. మాజీత, గోపిదాసు వజ్రమ్మ, పగడాల మల్లారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

వివేకానంద ప్రైవేటు పాఠశాలను సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్





నవతెలంగాణ-ములుగు

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. సర్వేలో అనేకమైన సమస్యలు వచ్చాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిరిపల్లి జీవన్, టీఎల్ రవిలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా మల్లంపల్లిలో ఉన్న వివేకానంద ప్రైవేట్ పాఠశాల గేటు ఎదుట మద్యం సీసాలు ఉండటం, పాఠశాలలో కాంపౌండ్ వాల్, పూర్తిస్థాయిలో బాత్‌రూంలు, ఫ్యాన్లు, క్వాలిఫికేషన్ టీచర్స్ లేరని, విచారణ జరిపి మల్లంపల్లి వివేకానంద పాఠశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిఎడల ఆ గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు, విద్యార్థులు అంతా ఏకమై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ, ములుగు మండల నాయకులు ధీకొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.

సేవా భావంలో ఆదర్శం.. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ..





సీఐ బండారి కుమార్

300 కుటుంబాలకు చేయూత.. నిత్యవసర సరుకుల పంపిణీ..

నవతెలంగాణ-వెంకటాపురం

గిరిజనులకు సేవచేయలనే లక్ష్యంతో గిరిజనులు తెలిపక ముందే వారికి కావలసిన వసతులు సమాకూర్చి ఏజన్సీలోనే కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆదర్శంగా నిలుస్తుందని సీఐ బండారి కుమార్ కొనియాడారు. బుధవారం స్థానిక కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 300 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు , దుప్పట్లు టవల్స్, బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతిరావులు మాట్లాడారు. గిరిజనులకు కావాల్సిన వసతులు కల్పించడంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ముందు వరుసలో ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజనుల కు చట్టాలు, బాలల హక్కులపై ములుగు జిల్లా సఖి అధికారి కల్పన, బాలల హక్కుల సలహాహదారు సంజీవ్‌లు గిరిజనులకు అవగాహన కల్పించడం మంచి పరిణామమన్నారు. ముఖ్యంగా గిరిజనులు తమ పిల్లలను బాల్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, బాల్య వివాహాలు, వారి రక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక చట్టాలు, ఆపద సమయంలో వ్యవహరించాల్సిన తీరు బాల్య వివాహాలు వాటి దుష్ప్రభావాలపై కల్పించిన అవగాహన, ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమన్నారు. గత 15 సంవత్సరాలుగా కాఫెడ్ సంస్థ గిరిజన గ్రామాల్లో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈసంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. అనంతరం గిరిజన గ్రామాల్లో నిత్యం వారికి అవగాహన కల్పించడంలో ముందున్న తమ సిబ్బందిని సన్మానించారు. ఈకార్యక్రమంలో కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్థురాజు, కాంగ్రెస్ బి బ్లాక్ నాయకులు చిడెం శివ, మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ , చర్చ్ ఫాదర్, కోఆర్డినేటర్స్, గొంది కామేష్, గొంది హనుమంత్, యూనిమేటర్స్, ప్రశాంత్ నరేష్, ప్రసాద్, భాస్కర్, స్వరూప, పద్మ ఉష, ఇందిరా, రమాదేవి, సుజలలు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్



నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మేడు దుల మమన్ బుధవారం తెలిపారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యల చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డాడు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిఎడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎబీవీపీ నగర కార్యదర్శి బానోత్ అఖిల్, శ్రీధన్, పూర్ణ, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్‌వర్మ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మంగపేట:

బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీని యర్ నాయకులు అఖినేపల్లి మల్లారం గ్రామ మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధర్‌వర్మ పుట్టినరోజు వేడుకలను బుధవారం మండల యువత ఘనంగా జరిపారు. నిత్యం మండల అభివృద్ధి కోసం శ్రమిస్తూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచే శ్రీధర్ వర్మ జన్మదిన వేడుకలను పలు గ్రామాల్లో యువకులు కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ వర్మ అకినెపల్లి మల్లారం లోని ఆయన నివాసానికి వెళ్లి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి గుండేటి రాజుయాదవ్, చల్లగురుగుల తిరుపతి, రాజమల్ల సుకుమార్, ముప్పారాపు సందీప్, జానపట్ల విష్ణు, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

నాణ్యతకు పేరెన్నికైనది రామ్‌రాజ్ కాటన్ వస్త్రాలు

ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాణ్యతకు పేరెన్నికైనది రామ్‌రాజ్ కాటన్‌షోరూమ్ వస్త్రాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు కొనియాడారు. హన్మకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్‌షోరూంను వారు సాంప్రదాయ దుస్తులను ధరించి జ్యోతి ప్రజ్వలనతో పాటు రిబ్బన్‌కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాంరాజ్ కాటన్స్ సీనియర్ జనరల్ మేనేజర్ శశిధరన్‌నాయర్ మాట్లాడుతూ రామ్‌రాజ్ కాటన్ అందిస్తున్న నాణ్యమైన ధోతీలు, చొక్కాలు, ఇన్నర్ వేర్‌లు, నిట్ వేర్‌లు, ఫ్యాబ్రిక్స్, కిడ్స్ , ఉమెన్స్ వేర్ స్వదేశీ బ్రాండ్, ఇవి సంస్కతి, సంప్రదాయాల ఆవిష్కరణల, ఉత్పత్తుల సమ్మేళనంతో తయారుచేయబడ్డాయన్నారు. పట్టు రకాల్లో ఒకటైన ప్రీమియం ధోతీలు అనేక రకాల ప్రత్యేక రంగులు,డిజైన్లు ఈ షోరూంలో లభిస్తాయన్నారు. ప్రారంభోత్సవంలో ముప్పడి విజయ్ కుమార్ రెడ్డి,హరీష్ రెడ్డి, ఛైర్మన్ రామ్ సాయం,తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో యూఎస్ఎఫ్ఐ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సామాజిక వేత రిటైర్డ్ టీచర్ అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చెయ్యకపోవడం ఆచార్యానికి గురి చేస్తుందని అన్నారు.అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ మరియు పీజీ, జూనియర్ కళాశాలు నడుపుతున్నారు. వేలాదిమంది ఉపాధ్యాయులు దీన్ని జీవన ఆధారంగా చేసుకొని ఉన్నారు. దీనివల్ల అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ జూనియర్ కళాశాలలో సేవా దక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని అన్నారు.వారు సామాజిక స్పహతో పని చేస్తున్న వారిపై కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే స్థితి ఏర్పడిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయడంలేదని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్‌ను పెండింగ్ లో ఉంది.తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలతో చర్చలు జరిపి వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఉన్నారు. గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థులు చూస్తూ ఊరుకోరని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు మా లోతు రాజేష్ నాయక్ మధు, సూరి, సహాయ కార్యదర్శి రంగస్వామి, గణేష్, తిరుపతి పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సుభాష్ గౌడ్ సంతాప సభ



నవతెలంగాణ-నయీంనగర్

సీనియర్ జర్నలిస్టు సుభాష్‌గౌడ్ సంతాప సభను భీమారంలోని డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నిబద్ధతతో పనిచేసే విలువలున్న వ్యక్తి సుభాష్ గౌడ్ అని కొనియాడారు. సుభాష్‌గౌడ్ అంకితభావం ఉన్న జర్నలిస్ట్ అని తెలిపారు, గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా అండగాఉంటూ పరిష్కరించేవాడని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి గౌడ సంఘాల జేఏసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, గోపా హన్మకొండ జి ల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, మార్క రవి గౌడ్, వల్లల జగన్ గౌడ్, నకరికంటి మోహన్, కాసగాని అశోక్ గౌడ్,బత్తని రమేష్ గౌడ్, పులి మోహన్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, బానుప్రకాష్, చిర్ర సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

హసన్‌పర్తి : సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ మరణం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని హసన్ పర్తి మండల మీడియా పాయింట్ అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ అన్నారు.హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన నాయకపు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మతి చెందాడు.హసన్ పర్తి మండల మీడియా పాయింట్ జర్నలిస్ట్ లు సుభాష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి,సుభాష్ గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులార్పించారు.అనంతరం సుభాష్ గౌడ్ ఇంటి నుండి భీమారం బస్ స్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు విజయ్ కుమార్, అహ్మద్, సందెల కిషోర్, చిరంజీవి, సదానందం, ఓదెలు, సతీష్, కుమారస్వామి, సంపత్, శ్రీనివాస్ దేవ్, ఎర్ర కుమార్, సుమన్,తండమండ్ల శ్రీనివాస్, పోగుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ల సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల విద్యాశాఖాధికారి గడ్డం.బిక్షపతి ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఎం ఆర్ సి భవనంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మామిడి పధ్వి, పెంట తిరుపతి, విజయ్, కుమారస్వామి, సామయ్య, గుర్రం అశోక్, శివకుమార్, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను బుధవారం మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కొండా దంపతుల హయాంలోనే శాయంపేట మండలం అన్ని రంగాలలో అభివద్ధి చెందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజి కో-ఆప్షన్స్ సభ్యుడు ఎండి సాదిక్, నాయకులు చింతల భాస్కర్, సామల రవీందర్, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్, మాడిశెట్టి చిరంజీవి, ప్రభాకర్, స్వామి, కుమారస్వామి పాల్గొన్నారు.

విక్రయదారులు అనుమతులు తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

దీపావళి టపాసు దుకాణాల యజమానులు విక్రయాలకు అనుమతులు విధిగా తీసుకోవాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్కతుర్తి, ముల్కనూర్, వంగర పోలీసు స్టేషను పరిధి లోని టపాసుల దుకాణాలు నిర్వహించే నిర్వాహకులు, ఖాళీ ప్రదేశాలలో, దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలను సూచించారు. దుకాణానికి ముందు వాటర్ డ్రమ్ములు, ఇసుకతో కూడిన బకెట్లు ఏర్పాటు చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి షాపులు నిర్వహించ వద్దనీ కిరాణా షాపుల్లో టపాసుల విక్రయాలు చేపట్ట వద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలకు గురికావాల్సి వస్తుందని సూచించారు.

జిఓ నెం.29 రద్దు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలోని గ్రూప్-1 నియామకాల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే జిఓ నెం.29 తక్షణమే రద్దు చేయాలని, గత నియామకాలకు అనుసరించిన పాత జీవో 55 పునరుద్ధరించి దీని ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు జీ.ఓ. నెంబర్. 29 రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ప్లేకార్డ్సతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ బేషజాలాలకు పోకుండా గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులతో చర్చలు జరపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 రద్దు చేసిన తర్వాతనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యా ర్థి, గ్రూప్-1 ఇతర నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి పెద్ద ఎత్తున సంఘ టితంగా ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ పిడిఎస్‌యు నాయకులు అశోక్ ,నరేష్, చరణ్, వీరన్న, సూర్య, స్వాతి, పథ్వీరాజ్ ,సంగీత, అనూష పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎంపీపీఎస్ లక్ష్మి తండాలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు ఏ స్వరూప కు వీడ్కోలు, డిఎస్సీ 2024లో ఎంపిక కాబడి పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయుడు ఎల్ రాజులకు ఆహ్వానం తెలుపుతూ శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు ఏ స్వరూప సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శ్రీనివాసు, రాజ్ కుమార్, విద్యార్థులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీని కలిసిన బండిసుధాకర్ గౌడ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేరళలోని వయనాడ్ లోకసభ స్థానానికి జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రియాంకగాంధీ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-కమలాపూర్ / ఆత్మకూరు

రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి విడనాడి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం కమలాపూర్, ఆత్మకూర్ మండల కేంద్రాల్లో, బస్టాండ్ ఆవరణంలో ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల మురళీల ఆధ్వర్యంలో వేరు వేరుగా నిర్వహించిన సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి విడనాడి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న హనుమకొండ లో జరగబోయే మాదిగల ధర్మ యుద్ధ మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ, ఇసెంపల్లి ప్రభాకర్, వేల్పుల సుధాకర్ భూమయ్య, ఆత్మకూర్ మండల సీనియర్ నాయకులు నదునూరి రఘు, కోయిల లక్ష్మణ్ అక్కంపేట గ్రామ అధ్యక్షుడు పోలేపాక వినోద్, ఉపాధ్యక్షులు మాదాసు పైడి, సిలువేరు శ్రీను, వర్షం ప్రవీణ్, కొలెపాక రాజు , వేల్పుల గణేష్ , శిరిడి సాయి పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం మీడియా అధికార ప్రతినిధిగా మధుకర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన రామంచ మధుకర్ నియమితులయ్యారు.ఈ మేరకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ బుదవారం మధుకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు.మధుకర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో హసన్ పర్తి మండలంలో చురుకుగా,క్రియాశీలకంగా పని చేశారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు తన వంతు సహకారాలు అందిస్తానని,తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్‌యాదవ్,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చిలువేరు రమేష్,హసన్ పర్తి మండల అధ్యక్షుడు బుర్ర రవీందర్ గౌడ్, ఉద్యమకారులు అందరికీ మధుకర్ కతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
8
మహబూబాబాద్
గురువారం అక్టోబర్ 24, 2024
www.navatelangana.com

సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో నిరుపయోగంగా ఉంటున్న దేవదాయ భూమిలో సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) అబ్బాయి పాలెం గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్బాయి పాలెం గ్రామంలో శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం పేరుతో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ భూమికి సరైన సాగనీరు లేక పంటలు పండడం లేదన్నారు. కొంతమంది రైతులు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నా కానీ అట్టి భూమిలో ఎలాంటి పంటలు సక్రమంగా పండగ దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవదాయ శాఖామంత్రి కొండ సురేఖ చెప్పినట్లుగా దేవాలయ భూములల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పడం అభినందనీయమని ఇలాంటి భూములను ఎంపిక చేసుకొని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ కొరత లేకుండా పోతుందని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈసమావేశంలో నందిపాటి వెంకన్న, ఎర్ర ఎంకన్న, కామిడ్ల వెంకన్న, జిన్న మాధవి, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలు అరికట్టాలి

వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:

కరెంట్ కోతలు అరికట్టాలని ఏజెన్సీ ప్రాంత రైతులు బుధవారం కంబాలపల్లి సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ కు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో కరెంటు కోతలు అధికంగా ఉండటం వల్ల వ్యవసాయ రైతుల బోరు మోటర్లు నడవక పంటలు ఎండిపోయి, కరెంటు రావడం, పోవడం వల్ల మోటర్లు కాలిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో కరెంట్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మేకపోతుల నాగేష్, జి.భిక్షమయ్య, చింత కృష్ణ, చింత రాంబాబు, బి.భీమ, ఎం.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్:

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు అక్టోబర్ 25, 26 తేదీలలో ఎం.ఉప్పలయ్య నగర్ సరిత ప్రాంగణం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో జరుగుతున్నవని, ఈమహాసభలను జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ పిలుపునిచ్చారు బుధవారం స్థానిక కార్యాలయం పెరమండ్ల జగన్నాథ భవనం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఈ మాసభల్లో చర్చించి రాబోయే రోజుల్లో సంఘం ఆద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు మహాసభ రూపుదిద్దుకుంటుందన్నారు. కావున మహాసభ జయప్రదానికి మేధావులు, సామాజిక కార్యకర్తలు అన్ని విధాల ప్రజానీకం హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో గౌరమ్మ మాదాసు నరేష్, సరిత, సుధాకర్, వెంకటేష్, సారయ్య నాగరాజు, యాకయ్య ఎల్లయ్య, రాజు బాలు, యాకమ్మ పాల్గొన్నారు.

ఈనెల 26న ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ

నవతెలంగాణ-మరిపెడ



మహాజన నేత మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఈ నెల 26న హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం కాలనీ మాదిగ కుల పెద్దలు, యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గూగ్గిళ్ళ నవీన్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాగంటి.రమేష్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 26న జరిగే సమావేశానికి మరిపెడ నుండి మాదిగలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జనక స్వామి మాదిగ, ఇరుగు పార్దు మాదిగ, అశోక్ మాదిగ, కవి మాదిగ, ప్రభాకర్ మాదిగ, నవీన్ మాదిగ, ఏడేళ్లినిఖిల్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధులను ఆదుకోవడం అందరి బాధ్యత

1500 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ..

తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్



నవతెలంగాణ-దంతాలపల్లి

అనాధ వృద్ధులను ఆదుకోవడం అనేది అందరి బాధ్యత అని తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ అన్నారు. బుధవారం జన వికాస ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పిల్లల ప్రేమాభిమానాలకు నోచుకొని అనాధలను ఆదుకోవడం ఒక గొప్ప అవకాశం అన్నారు. సేవా భావంతో ఇలాంటి1500 మంది అనాధ వృద్ధులకు,150 మంది దివ్యాంగులకు, అన్నదానం, నిత్యవసర సరుకుల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని చెప్పారు. అనాధ వృద్ధుల మధ్య ఉండి మాట్లాడుతుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు నేను కూడా ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో బాలవికాస ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్, జన వికాస మండల కోఆర్డినేటర్లు కందుకూరి సుకన్య, శోభారాణి, వెంకటరత్నం, స్వర్ణలత, యాకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలపై నిర్ణయం తీసుకోవాలి

టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రునాయక్

నవతెలంగాణ-బయ్యారం:



సుదీర్ఘకాలం పాటు పెండింగ్‌లో ఉన్న ఐదు కరువు భత్యాల పై మంత్రివర్గం దృష్టి సారించి మంజూరు చేయాలని టీఎస్ టీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.భద్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎప్పుడు రాష్ట్ర, దేశ చరిత్రలో లేని విధంగా గత రెండున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకి రావాల్సిన కరువు భత్యాలను వాయిదా వేసుకుంటూ, ఇబ్బందికి గురి చేస్తున్నారని వాపోయారు. ఇకనైనా ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల మీద దృష్టి సారించి దీపావళి కానుకగా అయినా కరువు భత్యాలను విడుదల చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఇప్పటి నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్యంగా వారి వారి సమస్యల మీద పోరాటం చేసేందుకు ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సమాయాత్తమవుతామని హెచ్చరించారు.

గిరిజన విద్యార్థులకు ప్రత్యేక కోర్సులలో శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర గిరిజనాభివద్ధి సంస్థ, ఐటీడీఏ ఏటూరునాగారం అధ్వర్యంలో లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పదవ తరగతి పాస్ అయిన గిరిజన బాలురు, బాలికలు విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను శిక్షణ ఇవ్వనున్నట్లు ఎటునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు విద్యార్థులు ఐటీఐ ఏటూరునాగారం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను మ్యాన్ పాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ మరియు డిజిటల్ మ్యాన్ పాక్చారింగ్ టెక్నీషియన్, అర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సు సీఎస్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్ తదితర కోర్సులలో కాలపరమితి 1 సంవత్సరము నుండి 2 సంవత్సరము వ్యవధిగా కోర్సు చేయవచ్చునన్నారు. అక్టోబర్ 23 వ తేదీన హనుమకొండ, గిరిజన భవన్ లో, 25వ తేదీన మహబూబాబాద్ గిరిజన భవన్‌లో, 26వ తేదీన ములుగు గిరిజన భవన్‌లో ప్రవేశాలకు ఎంపిక కార్యక్రమము జరుగునని, శిక్షణ అనంతరం టాటా కంపెనీ నందు ఉపాధి అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులలో రక్తహీనతను గుర్తించాలి

సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

పాఠశాల విద్యార్థులలో రక్తహీనత గుర్తించాలనే వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కట్టెల మండే అంగన్‌వాడీ సెంటర్ నందు నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలలో రక్తహీనతను గుర్తించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రాలను ఇవ్వాలని తెలిపారు. డ్రైడేను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు సూచించారు. అలాగే పిల్లలు వ్యక్తిగత శుభ్రత పాటించేలా చూడాలని తెలిపినారు. ఈకార్యక్రమంలో ఏఎన్‌ఎం భవిత, లలిత, అంగన్‌వాడీ టీచర్ మాధవీ, ఆశాలు, సరితలు పాల్గొన్నారు. .

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్

ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-మహబూబాబాద్

రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా, కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్ మాట్లాడుతూ జిల్లాలో (20) బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్‌పెక్టర్ల సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, డీర్టీవో జైపాల్ రెడ్డి, ఆర్టీఓ సాయి కిరణ్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ డీఈ ఉపేందర్, నేషనల్ హైవే డీఈ అమీర్, బషీర్, కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్‌లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సమావేశం

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్థానిక సంస్థల రిజర్వేషన్ల దమాషా ప్రకారం పై చర్చించేందుకు నవంబర్ 2న హనుమకొండ కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే అంశంపై హైదరాబాదు నుండి బీసీ కమిషన్ చైర్మన్, నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ కమిషనర్ బాల మాయ దేవి, అన్ని జిల్లాల కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావులు పాల్గొన్నారు, ఇదే అంశంపై చర్చించేందుకు నవంబర్ 2న ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులతో హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో ఎవరైనా హాజరు కావచ్చునని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీఆర్‌టీయూ టీఎస్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈసందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో కల్పించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ నెల్లికుదురు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నరసింహారెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, మండల బాధ్యులు ఫణీంద్ర, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, జీహెచ్ఎస్ నెల్లికుదురు ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం:

ప్లాస్టిక్ ను నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని డిఎంహెచ్ఓ మురళీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జూట్ బ్యాగులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జగ్గుతాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ తన సొంత ఖర్చులతో జూట్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అభినందించారు. అందరూ కూడా ఇలాంటి మంచి పనులు అలవాటు చేసుకొని ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారిసాగర్, వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాను సారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా బయ్యారం జూనియర్ కాలేజీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కోర్టులు ఏర్పాటు చేయాలి

బార్ అసోసియేషన్ ప్రతినిధులు

నవతెలంగాణ-తొర్రూరు

చిరకాల డిమాండ్ గా ఉన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జీ, సబ్ జడ్జీ కోర్టులను తొర్రూర్‌లో ఏర్పాటు చేయాలని కోరుతూ తొర్రూర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ హైకోర్టులో పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ నందాను బుధవారం కలిసి రిప్రజెంటేషన్ అందజేసారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్యే ఘనపురం, సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, పొదకంటి యాకాంబరం, వల్లపు అయిలోని, శ్రీనివాస్, ప్రదీప్, మాదగాని నాగరాజు తదితరులు పాల్గొని నూతన కోర్టుల ఏర్పాటు, మరిపెడలో ఏర్పాటు చేయదలచిన కోర్టులో దంతాలపల్లి మండలం మినహాయింపు ఆవశ్యకతను తెలియజేసారు, అందుకు పోర్ట్ పోలియో జడ్జి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



శ్రీపాల్ రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలి..

పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి

నవతెలంగాణ -మరిపెడ

వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పీఆర్‌టీయూ సంఘ అభ్యర్థి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పీఆర్‌టీయూ మరిపెడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్‌గౌడ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకొచ్చిన సంఘం పీఆర్‌టీయూ అని అన్నారు. మరిపెడ మండలంలోని సీతారాంపురం, మరిపెడ, గుండెపుడి, తానంచర్ల, వీరారం, ఎల్లంపేట, చిల్లంచర్ల, రాంపురం ఉన్నత పాఠశాలల్లో పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ బాధ్యులు గుగులోత్ అర్జున్ నాయక్, రాంమోహన్, లింగయ్య, సునీల్, యాకయ్య, సరోజ, గుర్రం. వెంకన్న, ప్రసాద్, గుగులోత్ వెంకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్..

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గూడూరు



స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డిలు పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరు, వివిధ వివిధ రకాల తుపాకుల పనితీరును విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాల, అరబిందో హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు

ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బీఆర్ఎస్ దీక్ష



నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలో 48 గంటల ఉపవాసదీక్షను బీఆర్ఎస్ మండల నాయకత్వం చేపట్టింది. గూడూరు మండల బిఆర్ఎస్. పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈదీక్ష శిబిరంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండిరహీంపాషా, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్, టౌన్ యూత్ కార్యదర్శి హైమద్, మండల ఎస్సీ సెల్. ఉపాధ్యక్షుడు చీదురు అనిల్, వెంకన్న, నాగేంద్రబాబు, కుమార్, రాజ్ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

మాలల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణను మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ బెజ్జం రమేష్ బుధవారం ఆవిష్కరించారు. మాలల మహాపాదయాత్ర 25 తేదీన భద్రాచలంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూనె రాములు, మండల ప్రచార కార్యదర్శి దోమ ఉపేందర్, నూనె కృష్ణ, పత్యం ఉపేందర్, శాంతి వర్ధన్, స్టాలిన్, కరుణాకర్, జమాల శేఖర్ లు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళి

నవతెలంగాణ-మరిపెడ

పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా మరిపెడ పట్టణ కేంద్రంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి కార్గిల్ సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి పోలీస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్గిల్ స్థూపం వద్ద అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తులను వెలిగించారు. ఉదయం పూట విద్యార్థులకు పోలీసు చట్టాలపైన, ఆయుధాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్‌హెచ్ఓ బోలగాని సతీష్ గౌడ్, ఎస్సైలు సంతోష్‌కుమార్, నాగేష్, ఝాన్సీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, మైనార్టీ జిల్లా నాయకులు ఎస్‌కే.అఫ్జల్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మార్కెట్ చైర్మన్‌గా అనుమాండ్ల తిరుపతిరెడ్డి నియామకం

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అనుమాండ్ల తిరుపతిరెడ్డిని నియమిస్తూ మార్కెటింగ్ కమిటీ రాష్ట్ర సెక్రటరీ రఘునందన్ రావు బుధవారం నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. తొర్రూర్ మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల తిరుపతిరెడ్డి చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా దంతాలపల్లి మండలానికి చెందిన బట్టు నాయక్ ను నియమిస్తూ వివిధ మండలాలకు చెందిన నాయకులను కమిటీ మెంబర్లుగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్ళాలి



నవతెలంగాణ-బయ్యారం:

ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య అన్నారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ బాలాజీపేట గ్రామ కమిటీ నాయకుడు, ప్రగతిశీల యువజన సంఘం, పీవైఎల్ మండల కమిటీ సభ్యులు, పీసా చట్టం అధ్యక్షుడు ఎర్ని వెంకటేష్ సంతాప సభ బుధవారం బాలాజీపేట గ్రామంలో మండల కమిటీ సభ్యులు తోకల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్యలు పాల్గొని మాట్లాడారు.. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే ప్రజా పోరాటాలలో క్రియాశీలక పాత్రని పోషించాడని, ఆదివాసీ కుటుంబంలో జన్మించిన వెంకటేష్ ఆదివాసి హక్కుల కోసం ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో తన వంతు పాత్రను పోషించుకుంటూ వస్తున్నటువంటి సందర్భంలో అకాల మరణం చెందడం ఆదివాసీ ఉద్యమాలకు కూడా తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ సబ్ డివిజనల్ కార్యదర్శి యాకన్న, డివిజన్ నాయకులు రామగిరి భిక్షం, మండల నాయకులు రామచంద్ర మురళి, రమేష్, ఉద్యోగస్తుల సంఘం జిల్లా నాయకులు ఎర్రమల శ్రీనివాస్, నిమ్మరబోయిన సహదేవ్, సతీష్, ఎర్రమళ్ళ వెంకన్న, సింగన బోయిన సునీత, కొత్త రామదాసు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి ఎల్లయ్య (50) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. తమ చిన్న కుమారుడు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా కాల కృత్యాలు తీర్చుకొని ఓ కిరాణం కొట్టుకు వెళ్లి పాల ప్యాకెట్ తెచ్చుకొని తమ ఇంటికి వెళ్లి మంచంలో సేద తీరగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే తుది శ్వాస విరిచారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం



నవతెలంగాణ-పెద్దవంగర:

కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని ఆపార్టీ నాయకులు దంతాలపల్లి ఉపేందర్, బండారి వెంకన్నలు అన్నారు. బుధవారం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురి కుటుంబాలను వారు దంతాలపల్లి రవి, జాటోత్ వెంకన్న తో కలిసి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేశబోయిన రామరాజు, జాటోత్ హర్య నాయక్, పల్లె సమ్మక్క, గొట్టిముక్కుల యాదగిరిలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ముత్తినేని వెంకన్న, భాషబోయిన యాకన్న, శివరాత్రి సంపత్ కుమార్, వద్ది రామ్మూర్తి, దంతాలపల్లి ప్రశాంత్, మాలోత్ మోహన్, దంతాలపల్లి హనుమంతు, కొమ్మనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అనాధ వృద్ధులు, వికలాంగులను ఆదరించాలి

బాలవికాస ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్/తొర్రూర్



అనాధ వృద్ధులు, వికలాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు, బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు. బాలక్క సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100 మంది అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సహకరించిన దాతలకు బాలవికాస తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ, మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె.శైలజ, శోభారాణి, ఎం.సరిత, దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, ఆస్మా, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా మృతి

రూ.పదివేల ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలం లోని గాజులగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని పాటిమీదీ గూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో ఆయాగా విధులు నిర్వహిస్తున్న పెనక యాకమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులను ఐసిడిఎస్ సిబ్బంది పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసిడిఎస్ పరిధిలోని అయోధ్య పురం సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు కలిసి దహన కార్యక్రమానికి రూ.పదివేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిరుపతమ్మ, మంగమ్మ, రోహిన బేగం, స్వరూప, మంజుల, ఉమా, విజయ నాగమణిలు పాల్గొన్నారు